# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 275 | హైదరాబాద్ | సోమవారం 27-04-2026 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

బియ్యం, గుడ్లు కూడా కొనలేని దుస్థితి.. ఇరాన్‌లో ఆర్థిక విలయం

## ఇక మా టైం..
## మొదలైంది: కవిత




- తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో కవిత కొత్త పార్టీ
- 'మీ టైం అయిపోయింది, మా టైం మొదలైంది' అంటూ సంచలన ట్వీట్
- పార్టీ ఆవిర్భావ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై తీవ్ర విమర్శలు
- తండ్రి కేసీఆర్ పార్టీ పాత పేరుతోనే కొత్త రాజకీయ ప్రయాణం 11లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
## 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' పూర్తి

- తెలంగాణలో సెన్సస్ 2027 సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ ప్రారంభం
- స్వయంగా వివరాలు నమోదు చేసుకుని కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్
- కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో మే 10 వరకు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం
- తెలంగాణకు తొలి, దేశానికి మొదటి డిజిటల్ జనగణన ఇదే
- ఈసారి జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టనున్న అధికారులు



11లో



## అమెరికా అధ్యక్షులు..
## ఆగని హింసా రాజకీయాలు

- అమెరికా అధ్యక్ష పదవి ప్రమాదకరమైన వృత్తి అన్న డొనాల్డ్ ట్రంప్
- శనివారం నాటి ఘటనతో కలిపి ట్రంప్‌పై మూడుసార్లు హత్యాప్రయత్నం
- చరిత్రలో నలుగురు అమెరికా అధ్యక్షులు దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వైనం

11లో




## చెన్నై హైదరాబాద్ రైలులో
## అగ్నిప్రమాదం

- యాదాద్రి జిల్లా ఆలేరు వద్ద ఘటన
- రైలులోని S5 కోచ్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు
- ప్రాణభయంతో రైలు నుంచి కిందకు దూకేసిన ప్రయాణికులు
- పలువురికి స్వల్ప గాయాలు, తప్పిన ప్రాణనష్టం 11లో

## ఆకలితో అలమటించే దేశాల టాప్10
## జాబితాలో పాకిస్థాన్

- ప్రపంచంలో తీవ్ర ఆహార సంక్షోభం ఎదుర్కొంటున్న టాప్ 10 దేశాల్లో పాకిస్థాన్
- దేశంలో 1.1 కోట్ల మందికి పైగా ప్రజలు తీవ్ర ఆహార కొరతతో ఇబ్బందులు
- భారీ వర్షా లు, వరదల వల్లే సంక్షోభం తలెత్తిందని ఐరాస నివేదిక వెల్లడి
- బలూచిస్థాన్, సింధ్, ఖైబర్ పఖ్తుంఖ్వాలలో పోషకాహార లోపంపై ఆందోళన
- పెరగనున్న ద్రవ్యోల్బణంతో మరింత తీవ్రం కానున్న ఆహార కష్టాలు



11లో

## పెంచలకోన బ్రహ్మోత్సవాలు..
## సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

- పెంచలకోన బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం
- సీఎంను కలిసి ఆహ్వాన పత్రిక అందించిన ఎమ్మెల్యే కురుగొండ్ల
- ఈనెల 27 నుంచి మే 3 వరకు జరగనున్న ఉత్సవాలు
- ముఖ్యమంత్రికి స్వామివారి ప్రసాదాన్ని, ఆశీర్వచనం అందించిన అర్చకులు
- ఉత్సవాల ఏర్పాట్లపై ఆరా తీసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

11లో





## ట్రంప్‌పై కాల్పులు
## ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యక్రమం వద్ద కాల్పుల కలకలం
- క్షేమంగా బయటపడిన ట్రంప్.. ఆయన కుటుంబ సభ్యులు
- ఘటనను తీవ్రంగా ఖండించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదంటూ మోదీ వ్యాఖ్య

11లో

## ఢిల్లీ విమానాశ్రయంలో ప్రమాదం
## టేకాఫ్ రద్దు, ఆరుగురికి గాయాలు

- ఇంజన్‌లో సాంకేతిక లోపంతో అప్రమత్తమైన పైలట్లు
- ఎమర్జెన్సీ స్లైడ్ల ద్వారా ప్రయాణికుల తరలింపు
- ఆరుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు
- ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తుకు ఆదేశించిన ఎయిర్‌లైన్స్

11లో




# ప్రజా నాయకుడు

అధికారమనేది నడమంత్రపు సిరి- ముఖ్యంగా రాజకీయ రంగంలో! నడమంత్రపు సిరి, నరాలమీది కురుపు మనిషిని కుదురుగా ఉండనీయవన్నారు- తమ ఆత్మకథలో శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి. అహంకారానికి అధికారమే పునాది. అధికారానికి అహంకారమే సమాధి. అధికార దురహంకారం నిజానికొక విషపానీయం. విషం నిలువెల్లా వ్యాపిస్తే జనం పూడుస్తారు- భూమిలో! జనహితం కోసం కంఠంలో దాచేస్తే- పూజిస్తారు గుళ్లో! 'ధారుణి రాజ్యసంపద మదంబున కోమలి కృష్ణ చూచి...' దురహంకారంతో దుర్యోధనుడు దురాగతానికి ఒడిగట్టాడు. దాంతో వంశం సమూలంగా నాశనం అయింది- మహాభారతంలో! కొందరు నేతల అధికార మదానికి జనమంతా నట్టేట్లో మునగడాన్ని మనం కళ్లారా చూశాం- ప్రజాభారతంలో! నాయకత్వానికి అర్థం తెలిసిన వారు అహంకారాన్ని అణిచిపెడతారు. జాతీయ కాంగ్రెస్ మహాసభల ప్రవేశద్వారం దగ్గర ఆపి 'మీ గుర్తింపు చిహ్నం ఏది' అని నిలదీసిన సాధారణ కార్యకర్త దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌ను నెహ్రూ 'నేనెవరో తెలుసా' అని గద్దించలేదు. 'ఆమె ఎవరో తెలుసుకోండి' అన్నారు మెచ్చుకోలుగా! నిక్కచ్చితనానికి దక్కిన గౌరవం అది.

ప్రజా ప్రాతినిధ్యాన్ని- పెత్తనంగా భావిస్తున్న రోజులివి. రాజకీయం- తొలుత పెట్టుబడి, దరిమిలా దోపిడీగా పరిణమించిన కాలమిది. 'పరరాజ్యం పోయి ప్రజారాజ్యమేర్పడినా, అది కొందరికి మజా రాజ్యంగా, చాలామందికి క్షుధా రాజ్యంగా' మారిందన్నారు మహాకవి జాషువా. అడవిలో ఎన్నికల వేళ చెట్లన్నీ తమ ఓట్లు గొడ్డలి గుర్తుకు వేశాయి, గుత్తగా- గొడ్డలికి ఊతం ఇస్తున్నది తమ జాతికే చెందిన కర్ర కాబట్టి! ఆ గొడ్డలే చెట్లన్నీ నరికేసింది. అలాంటప్పుడే జనరాజ్యం- క్షుధారాజ్యంగా మారుతుంది. చీరాలలో సమావేశానికి సమయం మించిపోతోందని సహచరులు తొందరపెడుతుంటే 'పది నిమిషాలు ఆగండ్రా- ఇంకో రెండు కుట్లు ఉండిపోయాయి' అంటూనే చిరిగిన చొక్కాతో బయటకొచ్చారు- అప్పట్లోనే దేశానికి లక్షల రూపాయలు ధారపోసిన టంగుటూరి ప్రకాశం. 'సర్వస్వము స్వరాజ్య సమరయజ్ఞమునందు హోమమొనర్చిన సోమయాజి'గా, ప్రజానాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారు. అలాంటి నాయకులతోనే ప్రజా రాజ్యాలు ఏర్పడతాయి. ఆ నిజాయతీ, నిరాడంబరతలే ప్రకాశాన్ని- ప్రముఖ దేశ నాయకుల ఎదుట ధీమాగా తలెత్తుకు నిలబడేలా చేశాయి.

కృష్ణ తులాభారం ముగిసింది. సత్యభామ పతిదానానికి సిద్ధపడింది. సర్వసంగ పరిత్యాగి నారద మహర్షికి సేవకుడిగా మారితే తన గతేమిటన్న బెంగ మొదలైంది శ్రీకృష్ణుడికి. 'కస్తూరికా తిలకమ్మును పోనాడి ఊర్ధ్వపుండ్రమ్ములు' ఉంచమంటాడా! 'మౌక్తిక హరి నీలమణి హారములు మాని తులసిపేరుల మెడ' తొడగమంటాడా? 'పీతాంబరమ్మును వీడ్కోలు కావించి కాషాయ వస్త్రాన్ని' కట్టమంటాడా... అంటూ భయంతో విలవిల్లాడిన వైనాన్ని ముత్తరాజు సుబ్బారావు అద్భుతంగా వర్ణించారు. ప్రస్తుతం కొందరు రాజకీయ పదవీచ్యుతుల పరితాపం సరిగ్గా అదే! అధికారయోగంతో నడమంత్రపు శ్రీమంతులై భోగలాలసతను మరిగిన వారందరికీ మనోవేదనా అదే! ఓ పుచ్చలపల్లి సుందరయ్యలా, ఓ రావి నారాయణరెడ్డిలా, ఓ వావిలాల గోపాలకృష్ణయ్యలా- తమను పాలకులుగా కాకుండా ప్రజాసేవకులుగా భావించిన వారికి, అధికారం ఉన్నా లేకున్నా నిరాడంబర జీవనశైలిని అనుసరించే గుమ్మడి నర్సయ్య వంటి వారికి ఆ బెంగ ఉండదు. పశ్చిమబెంగాల్‌లోని పురూలియా జిల్లాకు చెందిన కాశీపూర్ శాసనసభ్యులు కమలకాంత్ హన్సదా కూడా అలాంటి వారే. అయిదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్నా ఆకుకూరలు, ఆలుగడ్డలు, గంజి అన్నం... వంటి ఆయన సాదాసీదా ఆహారపుటలవాట్లలో గాని, బతుకు తీరులో గాని ఎలాంటి మార్పులూ రాలేదు. 'నిరాడంబర జీవితానికి ఆయన నిలువెత్తు నిదర్శనం' అంటున్నారు అక్కడివారంతా. అదే నిజానికి అసలైన సంపద!

# వాసవి మాత జయంతి వేడుకలు నిర్వహించిన జిల్లా పోలీసు యంత్రాంగం



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(భారత శక్తి) వాసవి మాత జయంతి పురస్కరించుకుని శనివారం జిల్లా పోలీసు ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో వాసవి మాత చిత్రపటానికి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పూలమాలలు అర్పించారు. శాంతి, ధర్మం, త్యాగానికి ప్రతీకగా నిలిచిన వాసవి మాత మహత్తర జీవితాన్ని స్మరించుకునే రోజు ఈరోజు అని తెలిపారు. వాసవి మాత చూపిన మార్గం సమాజానికి ఆదర్శమని, ధర్మం,న్యాయం కోసం జీవించాలనే సందేశాన్ని అందరికీ ఇస్తుందని జిల్లా పోలీసు అధికారులు పేర్కొన్నారు.

ఈ వేడుకల్లో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బదిలీ



నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (భారత శక్తి): రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ అధికారుల బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులను శనివారం రాత్రి జారీ చేసింది. మొత్తం 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన ఈ నిర్ణయంలో భాగంగా నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న అభిలాష అభినవ్‌ను బదిలీ చేశారు.

ఆమె స్థానంలో 2015 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి భవేష్ మిశ్రాను నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఐటీ, ఈ అండ్ సి శాఖలో స్పెషల్ సెక్రటరీగా ఉన్న భవేష్ మిశ్రా త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

నిర్మల్ జిల్లాలో కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన కాలంలో అభిలాష అభినవ్ ప్రజలతో సాన్నిహిత్యంగా మమేకమై పనిచేసిన అధికారిగా మంచి గుర్తింపు పొందారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, గ్రామీణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పర్యవేక్షణలో చురుకుగా వ్యవహరించారు. జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో ఆమె పాత్ర విశేషంగా నిలిచింది. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారం అందించే విధానంతో ఆమెకు మంచి పేరు వచ్చింది.

కాగా, అభిలాష అభినవ్‌ను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆమెను ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీగా నియమించింది.

# నిర్మల్ జిల్లాకు కొత్త కలెక్టర్‌గా భవేష్ మిశ్రా నియామకం



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 (భారత శక్తి): రాష్ట్ర ప్రభుత్వం శనివారం రాత్రి ఐఏఎస్ అధికారుల బదిలీలకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన ఈ ఉత్తర్వుల్లో భాగంగా, నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న అభిలాష అభినవ్‌ను బదిలీ చేశారు.

ఆమె స్థానంలో 2015 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి భవేష్ మిశ్రాను నిర్మల్ జిల్లా కొత్త కలెక్టర్‌గా నియమించారు. ప్రస్తుతం ఐటీ, ఈ అండ్ సి శాఖలో స్పెషల్ సెక్రటరీగా ఉన్న భవేష్ మిశ్రా త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇదిలా ఉండగా, అభిలాష అభినవ్‌ను ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీగా ప్రభుత్వం నియమించింది.

# సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా ప్రతీక్ జైన్

సంగారెడ్డి,భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 25:

సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా ప్రతీక్ జైన్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో నారాయణపేట కలెక్టర్ గా విధులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి, ప్రజలకు పారదర్శక సేవలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ఇంతకు ముందు పని చేసిన కలెక్టర్ ప్రావీణ్య ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీగా బదిలీ అయ్యారు.



# కలెక్టరేట్ లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు:

## జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(భారత శక్తి) కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆదివారం వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముందుగా ఆయన పలువురు అధికారులు, సంఘాల నాయకులతో కలిసి వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేశారు.

ఈ జయంతి వేడుకలలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(భారత శక్తి) నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా భవేశ్ మిశ్రా ఆదివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లాకు చేరుకున్న నూతన కలెక్టర్‌కు పూర్వపు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్‌లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా అధికారులు జీవరత్నం, డా. రాజేందర్, శ్రీనివాస్, నరసింహ రెడ్డి, దయానంద్, భోజన్న, సుధాకర్, విజయలక్ష్మి, రమణ, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జనగణన--2027లో స్వీయ గణనకు నేటి నుండి అవకాశం: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట,ఏప్రిల్ 26( భారత శక్తి న్యూస్ ప్రతినిధి): జిల్లాలో జనగణన --2027 కార్యక్రమంలో భాగంగా స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) ప్రక్రియకు నేటి నుండి అవకాశం కల్పించిన్నట్లు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్లైన్‌లో నమోదు చేయాలని లిజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌లి తెలిపారు.

జనగణన-2027లో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించనున్న స్వీయ గణనపై

ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు

ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పి పి టి ) ద్వారా స్వీయ గణన నమోదు ప్రక్రియ పైన మీడియా ప్రతినిధులకు వివరించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వీయ గణన ప్రక్రియ నేటి నుండి 10 మే 2026 వరకు అందుబాటులో ఉంటుందని ఈ కాలంలో ప్రజలు తమ ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, సౌకర్యాలు మొదలైన అంశాలను అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా సులభంగా నమోదు చేయవచ్చున్నారు

ఈసారి జనగణనలో మొదటిసారిగా స్వీయ గణనను ప్రవేశపెట్టడం జరిగిందని, ఇది దేశాన్ని డిజిటల్ దిశగా తీసుకెళ్లే ముఖ్యమైన అడుగు అని తెలిపారు.

స్వీయ గణన ముఖ్యాంశాలు:

- స్వీయ గణన ద్వారా కుటుంబాలు తమ వివరాలను స్వయంగా ఆన్లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం కల్పించబడింది
- ఈ ప్రక్రియ సురక్షితమైన వెబ్ పోర్టల్ ద్వారా మొబైల్ నంబర్ మరియు ఓటీపీ ఆధారంగా జరుగుతుంది
- గృహస్థులు తమ నివాస స్థలాన్ని (స్టేట్ , డిస్ట్రిక్ట్ , విలేజ్ /టౌన్ ) ఎంపిక చేసి డిజిటల్ మ్యాప్‌లో ఖచ్చితంగా గుర్తించాలి
- అడిగే ప్రశ్నలు సులభంగా అర్థమయ్యే విధంగా ఉండి, అవసరమైన సహాయం




కోసం ఫీూలం మరియు టూల్ టిప్స్ అందుబాటులో ఉంటాయి

- వివరాలు పూర్తిగా నమోదు చేసిన తరువాత ప్రత్యేకమైన రాజు ఐడి రామీ/ ఇమెయిల్ ద్వారా అందుతుంది

ఎన్యూమరేటర్ పాత్ర:

- స్వీయ గణన చేసినప్పటికీ ఎన్యూమరేటర్ గృహ సందర్శన తప్పనిసరి
- ఎన్యూమరేటర్ ఎస్ ఇ ఐడి ను సేకరించి, వివరాలను పరిశీలించి, అవసరమైతే సవరణలు చేసి ఫైనల్‌గా సమర్పిస్తారు
- నూా యాప్ ద్వారా డేటా ధృవీకరణ జరుగుతుంది
- రాజు చేయని కుటుంబాల వివరాలను ఎన్యూమరేటర్ స్వయంగా నమోదు చేస్తారు

ప్రజలు పాటించాల్సిన ముఖ్య సూచనలు:

- మీరు ప్రస్తుతం నివసిస్తున్న ప్రదేశంలోనే మీ వివరాలను నమోదు చేయాలి
- లొకేషన్ మ్యాపింగ్‌ను ఖచ్చితంగా చేయాలి
- ఒక మొబైల్ నంబర్‌తో ఒకే కుటుంబం నమోదు చేయాలి
- ఫైనల్ సబ్మిట్ చేసే ముందు వివరాలను జాగ్రత్తగా పరిశీలించాలి
- తప్పు లొకేషన్ లేదా తప్పు సమాచారం ఇచ్చినట్లయితే డేటా సరిపోలకపోవచ్చు

పోర్టల్‌లో లాగిన్ అయి ఓటీపీ ద్వారా ధృవీకరణ పూర్తి చేసి, నివాస స్థలాన్ని మ్యాప్‌లో సరిగ్గా గుర్తించి, కుటుంబానికి సంబంధించిన అన్ని వివరాలను నమోదు చేయాలని తెలిపారు.

సమర్పణ అనంతరం లభించే ఎస్ ఇ ఐడి ను భద్రపరచుకోవాలని సూచించారు.

ప్రజలు స్వయంగా తమ వివరాలు నమోదు చేయడం ద్వారా ఖచ్చితమైన జనగణన సాధ్యమవుతుందని ప్రతి కుటుంబం తప్పకుండా స్వీయ గణనలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం లో ముఖ్య ప్రణాళిక అధికారి కిషన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, ఎస్ ఓ ఇస్లావత్ ఓబులాలు, ఎస్ ఓ వి రామారావు, ఎం రాజేష్, దున్న శ్యామ్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉచిత అంబలి పంపిణీ కేంద్రాలు ఏర్పాటు : మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 ( భారత శక్తి ) : వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచిర్యాల బస్టాండ్, మార్కెట్, ఐబీ చౌరస్తా, హమాలీవాడ, సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ కాలనీ ఏరియాల్లో ఉచిత అంబలి పంపిణీ కేంద్రాలను జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ప్రజాసేవలో రాజీపడలేదని మానవ సేవయే మాధవ సేవ అని భావించి గత కొన్ని ఏళ్లుగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నమన్నారు. పేదవాళ్లకు సేవ చేయడమే ఈ ట్రస్టు లక్ష్యం అని అన్నారు. అంబలి కేంద్రాల వలన ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని మండు వేసవిలో తీర్చడమే ఈ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్ ,కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి



సంగారెడ్డి,భారతశక్తి ప్రతినిధి, ఏప్రిల్ 26:

సంగారెడ్డి పట్టణంలో వాసవి మహా సంస్థాన్ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ప్రభుత్వ అతిథి గృహం వద్ద జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ప్రభుత్వ అతిథి గృహం నుంచి కొత్త బస్టాండ్ కలెక్టరేట్ మీదుగా పాత బస్టాండ్ నుంచి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. జై వాసవి జై జై వాసవి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు, లలిత సహస్ర పారాయణం చదివారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాన్ని జరిపించారు.

**కలెక్టరేట్ లో వాసవి జయంతి**

రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా ప్రకటించడంతో కలెక్టర్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. వాసవి మాత చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ కార్యాలయం సూపరింటెండ్ విజయలక్ష్మి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూర్ణచందర్, కార్యదర్శి నామా భాస్కర్, వాసవి మహా సంస్థాన్ కోశాధికారి జూలకంటి మల్లేశం, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పుల్లూరి ప్రకాష్, చందా శ్రీధర్ ఇరుకుల ప్రదీప్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాడం రాధా కిషన్, జూలకంటి బుచ్చిలింగం పాల్గొన్నారు.

# సెల్ఫ్ ఎన్యూమరేషన్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

భూపాలపల్లి ప్రతినిధి,ఏప్రిల్ 26, (భారత శక్తి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుండి జనగణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తన నివాసంలో సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానంలో స్వయంగా తన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా స్వయంగా వివరాలు నమోదు చేసుకోవడం వల్ల ప్రజల సమయం ఆదా అవుతుందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు.

మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఆ సమయంలో ముందుగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన వారు నమోదు సమయంలో పొందిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను



జాగ్రత్తగా భద్రపరచుకోవాలని తెలిపారు.

జిల్లా ప్రజలు అందరూ బాధ్యతతో పాల్గొని జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఓ జవహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కలెక్టర్ ఆఫీస్ లో వాసవి మాత జయంతినిర్వహించిన కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి ప్రతినిధి ఏప్రిల్ 26 (భారత శక్తి) జయశంకర్ భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ ఆధ్వర్యంలో వాసవి మాతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని వాసవి మాతకు పూల మాలలు వేసి.ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసన సభ్యులు మాట్లాడుతూప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి నాడు అత్యంత వైభవంగా జరుపుకునే శ్రీ వాసవి మాత జన్మదినం ఎంతో పవిత్రమైనదని, పార్వతీ దేవి అవతారమైన వాసవి మాత అహింసా మార్గాన్ని అనుసరించి సమాజానికి శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలిచిన గొప్ప దైవం అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాతా జయంతిని అధికారికంగా జరపాలని ప్రకటించడం చాలా సంతోషమని స్పష్టం చేశారు. ఇది సమాజానికి గౌరవప్రదమైన విషయం మాత్రమే కాకుండా, సమాజంలో అహింసా, ధర్మం, సామాజిక సమానత్వం వంటి విలువలను ప్రోత్సహించే సందర్భంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.జిల్లాలో వాసవి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ వాసవి మాత ఆశీస్సులు లభించాలని కోరుకుంటూ, శాంతి, ఐక్యత, అభివృద్ధి కోసం అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ ఛైర్మన్ బుర్రా కొమురయ్య, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, కౌన్సిలర్లు, ఆర్యవైశ్య నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలు విద్యా, వైజ్ఞానిక రంగాల్లో ముందుకు రావాలి: షోయబ్ హుస్సేన్




నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(భారత శక్తి) మైనార్టీ వర్గాల అభివృద్ధికి విద్యా మరియు వైజ్ఞానిక అవగాహన కీలకమని ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షోయబ్ హుస్సేన్ పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించిన "బడిబాట" కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఒక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీజీ ఎంఆర్ ఐఈఎస్ (తెలంగాణ మైనారిటీస్ రెసిడెంటిల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ) విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా షోయబ్ హుస్సేన్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో మైనార్టీలు అన్ని రంగాల్లో రాణించాలంటే విద్యతో పాటు వైజ్ఞానిక దృక్పథం అవసరమని తెలిపారు. ఆధునిక సాంకేతికత, సైన్స్ మరియు పరిశోధనలపై పట్టు సాధిస్తేనే యువతకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. ముఖ్యంగా పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులు విద్యపై దృష్టి సారించాలని, ప్రభుత్వ అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు నిర్వాహకులు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లలను పాఠశాలలకు పంపించడం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే విద్యా, సైన్స్ పరిజ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు పలువురు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీ ద్వారా విద్యపై అవగాహన పెంచడం, విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపడం ప్రధాన లక్ష్యంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.

# వేసవికాలంలో పాటించాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్


సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 26:



ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పొలాల వద్ద గడ్డి వాములు, ఎండిన పంట అవశేషాలు ఉన్న ప్రాంతాల్లో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని అన్నారు. రైతులు తమ పొలాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, గడ్డి వాములు మరియు పొలాల సమీపంలో అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా నీటి తొట్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎండిన గడ్డి దగ్గర మంటలు వేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇళ్ల వద్ద వంటలు చేసి, పొయ్యిని పూర్తిగా ఆర్పకుండా పనులకు వెళ్లడం వల్ల గాలికి మళ్లీ మంటలు చెలరేగి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఎండాకాలం అధిక ఉష్ణోగ్రతలు ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రాత్రి వేళలలో ఇళ్ల బయట లేదా మేడలపై నిద్రించే పరిస్థితులు ఉంటాయని, ఈ సమయంలో దొంగలు అవకాశాన్ని ఉపయోగించుకునే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేసవి కాలంలో చెరువులు, కుంటల వద్ద ఈతకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా యువత మరియు చిన్నపిల్లలు అప్రమత్తంగా ఉండాలని, ఈతకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా పెద్దల పర్యవేక్షణలోనే వెళ్లాలని, లోతు తెలియని ప్రాంతాల్లో ఈతకు వెళ్లడం చాలా ప్రమాదకరమని అన్నారు. మద్యం సేవించి నీటిలోకి వెళ్లడం పూర్తిగా నిషేధమని, చెరువులు, కుంటల వద్ద నిర్లక్ష్యంగా ప్రవర్తించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే 100 లేదా 112 నంబర్లకు లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 కు సమాచారం అందించాలని సూచించారు.

గత సంవత్సరం వేసవికాలంలో జిల్లా గణాంకాలు:అగ్ని ప్రమాదాలు: 7,దొంగతనాలు: 50,చెరువుల వద్ద ప్రమాదాలు: 23

# జగిత్యాల కలెక్టరేట్ లో ఘనంగా వాసవీ మాత జయంతి వేడుకలు



జగిత్యాల, ఏప్రిల్ 26 ( భారత శక్తి ప్రతినిధి ):

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో వాసవీ మాత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి. ఎస్.లత పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత మాట్లాడుతూ వాసవీ మాత జయంతి సందర్భంగా ధర్మం, అహింస, సమానత్వం వంటి మహోన్నత విలువలను ప్రపంచానికి తెలియజేసిన వాసవీ మాత ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. వాసవీ మాత చూపించిన సత్య మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెంపొందించాలని కోరారు.ప్రతి ఏటా వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున వాసవీ మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తి శ్రద్ధలతో వాసవీ మాత ఉత్సవాలను నిర్వహిస్తూ, ధర్మం, నీతి, సేవాభావం వంటి మహత్తర విలువలను మన జీవితాల్లో ఆచరిస్తూ సమాజానికి ఆదర్శంగా ఉండాలని సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రవికుమార్ , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సంఘ ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మాపూర్ లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

జగిత్యాల, ఏప్రిల్ 26( భారత శక్తి ప్రతినిధి ):

ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం రోజున వాసవి మాత జయంతి సందర్భంగా తిమ్మాపూర్ గ్రామంలో వైశ్య సంఘం చైర్మన్ వావిలాల ప్రకాష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం మరియు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సాయిని శ్రీనివాస్, రాజయ్య, చంద సత్తయ్య వావిలాల ప్రకాష్, సత్తయ్య,గంగాధర్,మల్లికార్జున్ భూసాగర్,జగదీశ్వర్ ,నలుమాస్ శేఖర్, సంతోష్, సాయిని శరత్,రామ్ సాయి పాల్గొన్నారు.

# రంగయ్యపల్లి లో ఘనంగా బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవం




రేగొండ, ఏప్రిల్ 26 (భారత శక్తి ) భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 333వ ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి ఆలయంలో వేద పండితుల చేత ప్రత్యేక పూజలు, హోమాలు, యజ్ఞాలు నిర్వహించి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ప్రతి సంవత్సరం ఈ మహోత్సవాన్ని ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసి ఆలయ అభివృద్ధికి చొరవ చూపాలని కోరగా, ఆలయ నిర్మాణానికి సంబంధించిన పూర్వ నిర్మాణ పనులు చేపడతామని ఆయన హామీ ఇచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు, అర్చకులు శృంగారపు వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య తెలిపారు.ఈకార్యక్రమంలో శృంగారపు బిక్షపతి, విష్ణుమూర్తి,గురుమూర్తి, వేణు,సానుగోజు రమేష్, దేవేందర్, రామ్మూర్తి, రాజేష్, వడ్లూరి సమ్మయ్య, కాజుబోజు సూర్యప్రకాష్, అంజి, సంతోష్,భారత్, రవీందర్, పవన్,తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో ఖచ్చితత్వం, ప్రమాణాలను తూచా పాటించాలి: ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే. ఆర్. మాధవి రెడ్డి

## ఘనంగా సాగిన "సెన్సస్ 2027 సర్వే 2 కె రన్ ర్యాలీ

కడప, ఏప్రిల్ 26(భారత శక్తి ) : సమాచారం సేకరణలో ఖచ్చితత్వం మరియు ప్రమాణాలను అందించడం ద్వారా మన దేశ భవిష్య ఆర్థిక ప్రణాళికకు చక్కటి మార్గదర్శకాలు అందుతాయని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి పేర్కొన్నారు.

ఆదివారం ఉదయం జిల్లా ప్రజల్లో జనగణన 2027పై విస్తృత అవగాహన కల్పించే ఉద్దేశంతో 5కే రన్ కార్యక్రమాన్ని జిల్లా పరిపాలన యంత్రాంగం, కేఎంసి ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై సెన్సెస్ 2027 అవగాహన కల్పించే 2 కె రన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ప్రతి పౌరుడు ఖచ్చితమైన వివరాలను సమర్పించడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పనకు చక్కటి మార్గదర్శనం ఏర్పడుతుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు జనగణనలో సక్రమంగా పాల్గొని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.




ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2027 జనాభా గణనను సమగ్రంగా డిజిటల్ విధానంలో నిర్వహించాలన్నారు. అదేవిధంగా, హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ (హూూ) యాప్ యొక్క ముఖ్య ఫీచర్లు, వినియోగ విధానం పై ఆమె ప్రజలకు వివరించారు. స్వీయ గణన (సెల్ఫ్ ఏనుమేరేషన్ ) విధానపు ప్రాముఖ్యతను, దాని ద్వారా సమయపాలన, ఖచ్చితత్వం, పారదర్శకత వంటి ప్రయోజనాలను వివరించారు. 2027 జనాభా గణన రెండు దశల్లో జరుగుతుందని తెలిపారు. మొదటి దశలో ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన మరియు రెండవ దశలో జనాభా గణన నిర్వహించబడుతుందన్నారు. రెండవ దశలో కుల గణన కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. మొదటి దశను మే 1 నుంచి మే 30 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ దశలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన మెటీరియల్, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం, అలాగే రేడియో, టెలివిజన్, స్మార్ట్ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు తదితర సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నల వివరాలను ఎన్యుమరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని వివరించనున్నట్లు తెలిపారు. అలాగే, ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్లైన్లో నమోదు చేసుకొనేందుకు ప్రత్యేక పోర్టల్ అందుబాటులో వుందన్నారు.కార్యక్రమంలో ముందుగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి పచ్చ జెండా ఊపి.. సెన్సెస్ 2027 5కె రన్ ర్యాలీని ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ పలు ప్లకార్డులు, బ్యానర్లు పాటలతో నగరంలోని పలు ప్రధాన కూడళ్ల మీదుగా 7 రోడ్ల సర్కిల్ వరకు సాగింది.


ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్వో వెంకటపతి, కడప నగరపాలక సంస్థ కమీషనర్ రాకేష్ చంద్రం, సెన్సస్ జిల్లా ఇంచార్జి మోహన్ రమణ, స్థానిక నాయకులు ఆర్.శ్రీనివాస రెడ్డి, రెడ్డెయ్య జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రజాప్రతినిధులు, ఎన్జీవో ప్రతినిధులు, మెప్మా మహిళలు, విద్యార్థులు, యువత, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 ( భారత శక్తి ) : మందమరి మండలం పొన్నారం గ్రామ పంచాయతీలో నల్లెల్లి వినీత్ -- శ్రావంతి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ హాజరై, ఇందిరమ్మ ఇల్లు గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించి, వాస్తు పూజలో పాల్గొన్నారు.ఎంపీ గడ్డం వంశీ మాట్లాడుతూ పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఇలాంటి పథకాల ద్వారా సామాన్య ప్రజలకు నిజమైన సంక్షేమం చేరుతోందని తెలిపారు.వినీత్ -- శ్రావంతి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని రైతు మృతి.



రేగొండ, ఏప్రిల్ 26 (భారత శక్తి) ఆర్టీసీ బస్సు ఢీకొని రైతు మృతి చెందిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండల పరిధిలోని పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై చలివాగు వద్ద ఆదివారం జరిగింది. రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన సుంకరి రవీందర్ (45) ఆదివారం పరకాలలో బంధువుల పెళ్లి ఉండగా ద్విచక్ర వాహనంపై వెళ్ళాడు. పెళ్లికి హాజరై తిరిగి ఇంటికి వస్తుండగా చలివాగు వద్ద భూపాలపల్లి నుండి పరకాలకు వెళ్తున్న బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో రవీందర్ కు తీవ్ర గాయలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య రామ, కుమారుడు అజయ్,కూతురు వర్షిణి ఉన్నారు.భార్య రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపల్లి గోరీ ఎస్సై సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి తెలిపారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి నవరాత్రోత్సవాల్లో వైభవంగా సహస్ర కలశాభిషేకం





జగిత్యాల, ఏప్రిల్ 26 (భారత శక్తి ప్రతినిధి):

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఐదవ రోజు సందర్భంగా ఉదయం పూర్ణాహుతి సహిత ప్రత్యేక పూజలు నిర్వహించారు.నంతరం స్వామివారికి పురుష సూక్తం, శ్రీ సూక్తం, కల్పోక్త విధానాలు, సహస్రనామార్చన, పంచోపనిషత్తుల పారాయణంతో సహస్ర కలశాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో భక్తుల సమక్షంలో వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు జక్కు రవీందర్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ప్రధాన అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు తదితర అర్చకులు, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదం స్వీకరించారు.

# ధర్మపురిలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

జగిత్యాల, ఏప్రిల్ 26 (భారత శక్తి ప్రతినిధి):



ధర్మపురి పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత జయంతిని పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున సామూహికంగా పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి పారాయణం నిర్వహించారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య మహిళలు కుంకుమ పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు రైస్ మిల్లర్లు సహకరించాలి: మంత్రి సీతక్క

## పాడి పంటలకు నిలయంగా ములుగు జిల్లా






ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26

(భారత శక్తి) : రాష్ట్రంలోనే ములుగు జిల్లా పాడిపంటలకు నిలయంగా ఉందని, పలు రకాల పంటలు పండిస్తున్న రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు రైస్ మిల్లర్లుసహకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రవిచందర్, అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలో రైతులు పంటలు పండించేందుకు చెరువులు, సరస్సులు, కుంటలు అనేకంగా ఉండి వ్యవసాయం సాగు చేయడానికి నీటి కొదవ లేదని అన్నారు. రైస్ మిల్లర్లు ఎదుగుతూ రైతులు ఎదిగే విధంగా చొరువ చూపాలని, అసోసియేషన్ కోసం నూతన భవనం నిర్మించడం సంతోషకరమని తెలిపారు.

: అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ రైతుల వద్ద నుండి వరి ధాన్యాన్ని ఏ విధంగానైతే కొనుగోలు చేస్తున్నాము అదే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ వద్ద నుండి బియ్యాన్ని సేకరించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వలన పూర్తి స్థాయిలో వడ్లను పట్టలేక పోతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం సైతం మిల్లర్లకు అందించాల్సిన బకాయిలను సకాలంలో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ గా భోర్కడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 (భారత శక్తి): ములుగు జిల్లా నూతన కలెక్టర్‌గా భోర్కడే హేమంత్ సహదేవరావు జిల్లా కలెక్టరేట్‌లో అధికారికంగా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు ప్రాధాన్యతనిస్తామని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా రైస్ మిల్లర్స్ నూతన భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న కుంజా సూర్య

ములుగు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 (భారత శక్తి): ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా రైస్ మిల్లర్స్అసోసియేషన్ వారి నూతన భవనాన్ని రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన భవనప్రారంభోత్సవంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య హాజరై రైస్ మిల్లర్ల అసోసియేషన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్,యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నేపాల్ రావు, మహిపాల్ రెడ్డి,తిరుపతి,రాజు,రమేష్,సుమన్, యూత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భారత్--న్యూజిలాండ్ ఎఫ్‌టిఏ :

## పీయూష్ గోయల్, కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి

న్యూ ఢిల్లీ, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 26:

నారీ శక్తి నేతృత్వంలో చారిత్రక వాణిజ్య మైలురాయి భారత్, న్యూజిలాండ్ మధ్య సోమవారం కుదుర్చుకోనున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఏ), అభివృద్ధి చెందిన ప్రపంచంతో భారత్ జరుపుతున్న చర్చల్లో ఒక నిర్ణయాత్మక మైలురాయిగా నిలవనుంది. అంతర్జాతీయ ఆర్థిక భాగస్వామ్యాలను రైతులు, మహిళలు, యువత మరియు ఉపాధిని కల్పించే పరిశ్రమలకు ప్రత్యక్ష ప్రయోజనాలుగా మార్చాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతలో ఇదో కీలక అడుగు.

యునైటెడ్ కింగ్‌డమ్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) వంటి ప్రధాన అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో జరిగిన చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందాల వరుసలోనే ఈ ఎఫ్‌టిఏ కుదురుతోంది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, అస్థిరత కొనసాగుతున్నప్పటికీ, ఇటువంటి ఒప్పందాలు అంతర్జాతీయ మార్కెట్లలో భారత్ స్థితిని బలోపేతం చేస్తాయి. అలాగే... ప్రపంచంలోని అత్యంత లాభదాయకమైన ఆర్థిక వ్యవస్థలలో భారతీయ ఎగుమతిదారులకు పోటీతత్వ ప్రయోజనాన్ని కల్పిస్తాయి.

ఎగుమతులు, ఉపాధికి బలమైన ప్రోత్సాహం

భారతీయ ఉత్పత్తులన్నింటిపై సుంకాలను తక్షణమే రద్దు చేస్తామని న్యూజిలాండ్ హామీ ఇవ్వడం.ఈ ఉభయ పక్షాలకు ప్రయోజనకరమైన (విన్-విన్) ఒప్పందంలో అత్యంత కీలకాంశం. ప్రస్తుతం మన ప్రధాన ఎగుమతులపై అక్కడ 10% వరకు అమలవుతున్న పన్నుల అడ్డంకి తొలగిపోతుంది.

వస్త్రాలు, తివాచీలు, నూలు, బట్టలు, పాదరక్షలు, బ్యాగులు, బెల్టులు, ఆటోమొబైల్ విడిభాగాలు, యంత్రాలు, పనిముట్లు, రత్నాలు, ఆభరణాలు, హస్తకళల వంటి శ్రమతో కూడిన రంగాలకు ఇది భారీ ప్రోత్సాహాన్ని అందిస్తుంది. ఉద్యోగాలను సృష్టించే ఈ పరిశ్రమలు భారతీయ ఎమ్ఎస్ఎమ్ఈ వ్యవస్థకు వెన్నెముక లాంటివి. ఇవి ధరల పరంగా పోటీతత్వాన్ని, మార్కెట్ ప్రవేశాన్ని పొందడం ద్వారా లబ్ధి పొందుతాయి. దీనివల్ల ఎగుమతులు పెరగడమే కాకుండా.. తయారీ క్లస్టర్లు, కళాకారుల సంఘాలు, చిన్న తరహా పరిశ్రమలలో భారీ స్థాయిలో ఉపాధి కల్పన జరుగుతుంది.

ఈ ఒప్పందం 2014లో మోదీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి భారత వాణిజ్య విధానాన్ని నడిపిస్తున్న విస్తృత తాత్వికతను ప్రతిబింబిస్తుంది. ఇది సమగ్రత, సాధికారత, ఉమ్మడి శ్రేయస్సు అనే సూత్రాలపై ఆధారపడి ఉంది. వాణిజ్యం అనేది కేవలం వ్యాపారమే కాకుండా రైతులు, కార్మికులు, మహిళలు, యువత, అణగారిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చే జాతీయ పరివర్తన సాధనంగా పరిగణించబడుతోంది.

నారీ శక్తి ఇది భారత మొట్టమొదటి మహిళల నేతృత్వంలోని



ఎఫ్‌టిఏ. దీనికి సంబంధించిన చర్చలు జరిపిన బృందంలో దాదాపు అందరూ మహిళలే ఉండటం విశేషం. వీరిలో చీఫ్ నెగోషియేటర్, డిప్యూటీ చీఫ్ నెగోషియేటర్, సెక్టోరల్ లీడ్స్, న్యూజిలాండ్‌లో భారత రాయబారి కూడా ఉన్నారు.

మోదీ ప్రభుత్వంలో మహిళలకు పెరుగుతున్న ప్రాధాన్యతను ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుంది. అన్ని రంగాలలో పాలన, నాయకత్వం, నిర్ణయాధికారంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి జరుగుతున్న విస్తృత ప్రయత్నాలకు అనుగుణంగా ఉంది. జాతీయ అభివృద్ధికి నారీ శక్తి చోదక శక్తి అనే భావనను ఇది మరింత బలోపేతం చేస్తుంది.

రైతులకు ప్రథమ ప్రాధాన్యత

వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేలా ఈ ఎఫ్‌టిఏను అత్యంత జాగ్రత్తగా రూపొందించారు. కివీ, యాపిల్, తేనె వంటి ఉత్పత్తుల కోసం 'వ్యవసాయ ఉత్పాదకత కార్యాచరణ ప్రణాళికల'కు న్యూజిలాండ్ మద్దతు ఇస్తుంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా పరిశోధన సహకారం, సాగుదారుల సామర్థ్య పెంపు, తోటల నిర్వహణ పద్ధతులు, పంట అనంతర జాగ్రత్తలు, ఆహార భద్రత వ్యవస్థలు, 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు వంటి అంశాలు ఉన్నాయి. యాపిల్ సాగుదారులు, స్థిరమైన తేనెటీగల పెంపకానికి సంబంధించిన ప్రాజెక్టులు ఉత్పత్తిని, నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరుస్తాయి, తద్వారా వ్యవసాయ శ్రేయస్సు పెరుగుతుంది.

అదే సమయంలో, భారతదేశం తన ప్రధాన వ్యవసాయ ప్రయోజనాలను పటిష్టంగా కాపాడుకుంది. పాల ఉత్పత్తులు (పాలు, క్రీమ్, వే, పెరుగు మరియు చీజ్), కూరగాయలైన ఉల్లిపాయలు, శనగలు, బఠానీలు, మొక్కజొన్న, బాదం, చక్కెర, కొన్ని రకాల నూనెలు, కొవ్వు పదార్థాల వంటి సున్నితమైన ఉత్పత్తులను సుంకాల మినహాయింపు నుంచి మినహాయించింది. దీనివల్ల దేశీయ రైతులు విదేశీ దిగుమతుల పోటీ నుండి రక్షణ పొందుతారు. అన్ని వాణిజ్య చర్చల్లోనూ రైతులు, మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడటమే భారత్ విధానంలో ప్రధానాంశంగా ఉంది.

యువత, నిపుణులు భారతీయ యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త మార్గాలను సృష్టించేందుకు, విద్యార్థులు, నైపుణ్యం కలిగిన నిపుణుల కదలికలను మెరుగుపరచడం ఈ ఒప్పందంలోని ఒక ప్రధాన విషయం.

ఏదైనా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో మొదటిసారిగా, భారతీయ విద్యార్థుల కదలికలు, చదువు తర్వాత పని చేసే అవకాశాల కోసం న్యూజిలాండ్ ఒక నిర్మాణాత్మక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రవేశపెట్టింది. భారతీయ విద్యార్థుల సంఖ్యపై ఎటువంటి పరిమితులు లేవు. విద్యార్థులు చదువుకుంటూనే వారానికి కనీసం 20 గంటల పాటు పని చేయడానికి అనుమతి లభిస్తుంది. చదువు పూర్తయ్యాక వర్క్ రైట్స్ స్టెమ్ గ్రాడ్యుయేట్లకు మూడేళ్ల వరకు, డాక్టరల్ స్కాలర్లకు నాలుగేళ్ల వరకు పొడిగించబడ్డాయి.

ఈ ఒప్పందం ద్వారా ఏ సమయంలోనైనా 5,000 మంది భారతీయ నిపుణుల వరకు 'తాత్కాలిక ఉపాధి ప్రవేశ వీసా' మార్గాన్ని ప్రవేశపెట్టారు. దీని ద్వారా ఐటీ, ఇంజనీరింగ్, హెల్త్‌కేర్, విద్య, నిర్మాణం వంటి రంగాలతో పాటు యోగా, ఆయుర్వేదం, భారతీయ వంటకాలు, సంగీత విద్య వంటి ఎంపిక చేసిన సంప్రదాయ రంగాలలో నిపుణులు మూడేళ్ల వరకు అక్కడ ఉండవచ్చు.

అదనంగా, 'వర్కింగ్ హాలిడే వీసా' పథకం ద్వారా ఏటా ఒక వెయ్యి మంది భారతీయ యువకులు న్యూజిలాండ్‌లో 12 నెలల వరకు నివసించేందుకు, పని చేయడానికి అనుమతించబడతారు. ఇది సాంస్కృతిక మార్పిడిని, అంతర్జాతీయ అనుభవాన్ని పెంపొందిస్తుంది.

పెట్టుబడి మరియు ఆవిష్కరణలు

భారతదేశంలో 20 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సులభతరం చేసేందుకు న్యూజిలాండ్ కట్టుబడి ఉంది. ఇది తయారీ రంగం, మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ సేవలు, ఆవిష్కరణా వ్యవస్థలు, ఉపాధి కల్పనకు మద్దతునిస్తుందని భావిస్తున్నారు.

జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి ఈ ఒప్పందంలో ఒక 'రీబ్యాలెన్సింగ్ క్లాజ్' చేర్చబడింది. దీని ద్వారా పెట్టుబడి హామీలు నెరవేరని పక్షంలో భారతదేశం దిద్దుబాటు చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ ఒప్పందం పరిశోధన, సాంకేతిక బదిలీ, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణల ఆధారిత రంగాలలో సహకారాన్ని కూడా ప్రోత్సహిస్తుంది. దీనివల్ల వాణిజ్యంతో పాటు దీర్ఘకాలిక అభివృద్ధి భాగస్వామ్యాలు కూడా బలపడతాయి.

వాణిజ్య వ్యూహం భారతదేశం-న్యూజిలాండ్ ఎఫ్‌టిఏ, దేశీయ సున్నితమైన అంశాలను గౌరవిస్తూనే, మన దేశంలోని శ్రమతో కూడిన రంగాలకు అర్థవంతమైన మార్కెట్ ప్రవేశాన్ని కల్పించే అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలతో భాగస్వామ్యం వహించాలనే స్పష్టమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన వాణిజ్య వ్యూహాన్ని ప్రతిబింబిస్తుంది.

నేడు భారతదేశం బలం, విశ్వసనీయత ఉన్న స్థానం నుంచి చర్చలు జరుపుతోంది. తగిన రక్షణలు లేకుండా సున్నితమైన రంగాలను ఇబ్బందుల్లోకి నెట్టిన గత దశాబ్దాల వాణిజ్య ఒప్పందాలలా కాకుండా, వ్యవసాయం, డైరీ, ఇతర సున్నితమైన రంగాలు పూర్తి రక్షణలో ఉండేలా ప్రస్తుత చర్చలు జరుగుతున్నాయి.

భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో తన అనుబంధాన్ని మరింత పెంచుకుంటున్న తరుణంలో, ఈ వాణిజ్య ఒప్పందాలు వాణిజ్య విధానాన్ని జాతీయ అభివృద్ధి లక్ష్యాలతో ఎలా అనుసంధానించవచ్చో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తాయి. ఇది వికసిత భారత్ 2047 పథంలో సమ్మిళిత వృద్ధిని, దీర్ఘకాలిక ఆర్థిక స్థితిస్థాపకతను నిర్ధారిస్తుంది.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి



మెదక్ జిల్లా నర్సాపూర్, ఏప్రిల్ 26 (భారత శక్తి న్యూస్): కౌడిపల్లి మండలం దేవులపల్లి, హత్నూర్ మండలం రెడ్డి ఖానాపూర్, చందాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నియోజకవర్గంలోని పలు వివాహాలకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

నేడు పంబండ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారు పంపిణీ చేశారు.

పంబండ, ఉసిరికపల్లి, హంసన్‌పల్లి, వెంకటాపూర్, దేవులపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తామని తెలిపారు.

## బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న నూతన కలెక్టర్ దంపతులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(భారత శక్తి) నూతన కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఆయన సతీమణి ఇలా త్రిపాఠి ఆదివారం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు.



ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందించారు.

## పెట్రోలు బంకుల్లో ముందస్తు బుకింగ్.

### చీటీల ద్వారా పెట్రోల్ డీజిల్ పంపిణి.

### బ్లాక్ మార్కెట్కు తరులుతున్న పెట్రోల్ డీజిల్. ఉద్యోగులకు సామాన్యులకు అందని పెట్రోలు , డీజల్.

రుద్రవరం. ఏప్రిల్ 26 :

ప్రభుత్వము పెట్రోల్ డీజిల్ కొరత లేదని చెబుతున్నప్పటికీ పెట్రోల్ డీజిల్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి అధిక రేట్లకు విక్రయించుకుంటున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం రుద్రవరంలో రెండు పెట్రోలు బంకులు ఉన్నాయి. ఈ బంకుల్లో పెట్రోలు డీజిల్ కొనుగోలు చేయాలంటే ముందస్తుగా నిర్వాహకుల దగ్గర డబ్బులు చెల్లించి బుకింగ్ చేసుకొని పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నిబంధనల ప్రకారము పెట్రోల్ డీజిల్ బంకుల్లో ఎటువంటి ముందస్తు బుకింగ్ చేసుకోకుండా పెట్రోల్ డీజిల్ విక్రయించాల్సి ఉంది. నిర్వాహకులు మాత్రమే ఇష్టానుసారంగా పెట్రోల్ డీజిల్ ల విక్రయాలను జరుగుతూ ఉండడంతో సామాన్య ప్రజలకు పెట్రోల్ , డీజిల్ అందడం లేదు. ఎవరైతే ముందస్తుగా డబ్బులు చెల్లించి పెట్రోలు బంకుల యజమానుల దగ్గర బుకింగ్ చేసుకుంటా రో వారి కె డీజిల్ పెట్రోలు అందుతుంది. గత పది రోజుల నుంచి రుద్రవరం మండలంలో నరసాపురం, ఎల్లా వత్తుల, రుద్రవరం గ్రామాల్లో 5 పెట్రోల్ బంకులు ఉండగా 3 నుంచి 4 రోజుల దాకా పెట్రోలు బంకు లలో డీజిల్ పెట్రోలు లేదంటే మూత వేస్తున్నారు. దీంతో వినియోగదారులు బ్లాక్ మార్కెట్లో అధిక రేటు చెల్లించి పెట్రోల్ డీజిల్ కొనుగోలు చేస్తున్నారు. బ్లాక్ మార్కెట్లో పెట్రోలు రూ 150, డీజల్ రూ 130 లకు విక్రయిస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పెట్రోలు బంకుల దగ్గర పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.

## ఏపీలో మరోసారి చమురు షాక్..!

### వినియోగదారులకు చుక్కలు..!

తిరువూరు/ ఏప్రిల్ 26 :

ఏపీలో మరోసారి పెట్రోల్, డీజిల్ సంక్షోభం (ఈబీవశ్రీ అతీతిబతిబ) తలెత్తేలా కనిపిస్తోంది. రాష్ట్రంలో నిన్నటి నుండి పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల్లో డీజిల్ కొరత ఏర్పడటంతో వినియోగదారులు నిరాశగా వెనుదిరుగుతున్నారు.ఇంకొన్ని చోట్ల రెండు రోజులుగా చమురు కొరత ఉందని చెప్తున్నారు. చమురు కంపెనీలు క్రెడిట్ సౌకర్యం నిలిపివేయడమే ఇందుకు కారణమని కొన్ని పెట్రోల్ బంకుల యజమానులు చెప్తున్నారు. అంతర్జాతీయంగా పెరుగుతున్న ధరలు, సరఫరా ఇబ్బందులు కారణమని ఇంకొందరు చెప్తున్నారు.యన్ టి ఆర్ జిల్లా తిరువూరు మండలంతో పాటు దాని పరిసర ప్రాంతాల్లో గత కొద్ది రోజులుగా పెట్రోల్, డీజిల్ కొరత వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ముఖ్యంగా రిలయన్స్ బంక్, ఇండియన్ బంక్ ఉన్నటువంటి కీలక పెట్రోల్ బంకుల్లో 'నో డీజిల్' బోర్డులు దర్శనమిస్తుండటంతో ప్రయాణికులు, రైతులు బెంబేలెత్తిపోతున్నారు.

## స్వీయ గణన ద్వారా జనగణన వేగవంతం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ఏప్రిల్ 26

జనగణన 2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జన గణనను రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన రెండవ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని ఇందు కొరకు ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రముఖ వ్యక్తులు గణన అధికారులు యువత స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన పోర్టల్ అందుబాటులో ఉంటుందని జిల్లాస్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు గ్రామపంచాయతీలు మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో ష్ఠబిబిజూబ:// బఇ.ఇవనిబబీబ.ఐనీల.తిని వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని జనగణలో భాగంగా అధికారులు ఇంటికి వచ్చినప్పుడు స్వీయ గణన ఐ.డి. అందించవచ్చని తెలిపారు. జన గణన కొరకు అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు వాస్తవ సమాచారాన్ని అందించాలని దినపత్రికలు లోకల్ కేబుల్ చానళ్లు వాట్సాప్ గ్రూపులు సోషల్ మీడియా కార్యాలయాలను ప్రదర్శన ద్వారా ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

## రెడీ టు ఈట్ మటన్

హైదరాబాద్ ఏప్రిల్ 26

హైదరాబాద్ కు ప్రత్యేకమైన నిజామీ మాంసాహార వంటకాల రుచులను ఆధునిక జీవనశైలికి అనుగుణంగా కేవలం 5 నిమిషాల్లోనే వండుకుని తినోచ్చని అంటున్నారు గోల్డెన్ స్ప్రింగ్స్ ఆగ్రో సంస్థ నిర్వాహకులు. ఇతర ఆధునిక ఆహార పదార్థాలల మాంసాన్ని కూడా రెడీ-టు-ఈట్ ఉత్పత్తులుగా అందుబాటులోకి తీసుకొచ్చింది ఈ సంస్థ. నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్.ఎం.ఆర్.ఐ) సహకారంతో అభివృద్ధి చేసిన ఈ 'ఓల్డెన్ బైట్'ఉత్పత్తులను బంజారాహిల్స్లోని రత్నదీప్ సూపర్ మార్కెట్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐసీఏఆర్-ఎన్ఎంఆర్ఐ డైరెక్టర్ డా. బరబుద్దే మాట్లాడుతూ.. ఓల్డెన్ బైట్స్ సంస్థ పరిశుభ్రతతో, నాణ్యతతో ఉత్పత్తులు తయారు చేయడం అభినందనీయమన్నారు. దేశవ్యాప్తంగా రిటైల్ స్టోర్లు, ఈ-కామర్స్ వేదికల ద్వారా 'ఓల్డెన్ బైట్' ఉత్పత్తులను విస్తరిం చనున్నట్లు పేర్కొన్నారు.

## పెద్ద అగ్రహారంలో చలివేంద్రం ప్రారంభం

పిడుగురాళ్ల, ఏప్రిల్ 26

:పిడుగురాళ్ల మండలం పెద్ద అగ్రహారం గ్రామ పంచాయతీ లోని శివాలయం వద్ద వేసవి కాల దృష్ట్యా శుక్రవారం త్రాగునీటి చలివేంద్రం ఏర్పాటు చేయడమైనది. అనంతరం నెక్కంటి శీను సహకారంతో మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదర అనురాధ, గ్రామ ప్రత్యేక అధికారి, (డిప్యూటీ ఎంపీడీవో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు శాఖ), శ్రీ కె స్వామి నాయక్, పంచాయతీ అభివృద్ధి అధికారి ఎన్. రాజేష్ బాబు, గాలి రామారావు, స్వర్ణ గ్రామ సిబ్బంది బి. శ్రీనివాస్ నాయక్, ఎం. లక్ష్మారెడ్డి, షేక్. మౌలాలి, ఫీల్డ్ అసిస్టెంట్ అమరయ్య, గ్రామ నాయకులు బచ్చన బోయిన ఏడుకొండలు, ఆంజనేయులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పారిశుద్ధ్య సిబ్బంది, పాల్గొన్నారు.

## క్షణికావేశంలో చేసిన దాడికి 8 మందిపై హత్యాయత్నం కేసు నమోదు

దాచేపల్లి, ఏప్రిల్ 26

పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లో గురువారం రాత్రి జరిగిన ఘర్షణ ఘటనలో 8 మందిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు సీఐ రాజేశ్ తెలిపారు. సీఐ మీడియాతో మాట్లాడుతూ, క్షణికావేశంలో యువకులు ఓ వ్యక్తిపై దాడి చేయడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయని చెప్పారు. చట్టాన్ని ఎవ్వరూ చేతుల్లోకి తీసుకోవద్దని, వివాదాలు ఉంటే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు.

# లిక్కర్ స్కామ్..ఈడీ దాడులు

## 442 కోట్లు జప్తు చేసిన ఈడీ

విజయవాడ, ఏప్రిల్ 26

ఏపీ మద్యం కేసులో నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు శుక్రవారం నాడు సోదాలు నిర్వహిస్తున్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో పాటు రాజ్ కెసిరెడ్డి, బాలాజీ గోవిందప్ప, ధనుంజయరెడ్డి, కృష్ణ మోహన్, ఇళ్లల్లో నేటి ఉదయం నుంచి సోదాలు కొనసాగుతున్నాయి. లిక్కర్ స్కామ్ కేసులో సిట్ నివేదిక ఆధారంగా తిరుపతి, విజయవాడతో పాటు హైదరాబాద్‌లోనూ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తమ దర్యాప్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా మాజీ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితులు, నిందితులైన మాజీ ప్రజాప్రతినిధులు, అధికారుల నివాసాలే లక్ష్యంగా హైదరాబాద్, తిరుపతిలోని 12 ప్రాంతాల్లో ఈడీ హైదరాబాద్ యూనిట్ భారీ సోదాలు నిర్వహించింది. ఇప్పటికే నమోదైన ఈసీఐఆర్ (ఇఅఎఖీ) ఆధారంగా ఇది రెండో విడత దర్యాప్తు అని, సోదాల సమయంలో కీలక ఆస్తి పత్రాలు, ఆర్థిక లావాదేవీల రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.ముఖ్యంగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఐటీ సలహాదారు రాజ్ కేసిరెడ్డి వంటి ప్రముఖులపై ఈడీ తీవ్ర ఆరోపణలు చేసింది. విజయసాయి రెడ్డి మద్యం సరఫరా ఆర్డర్లను ప్రభావితం చేశారని, చెవిరెడ్డి నిధుల తరలింపు, విదేశీ పెట్టుబడుల వ్యవహారాలను పర్యవేక్షించారని ఈడీ పేర్కొంది. అలాగే మాజీ సీఎం జగన్ మాజీ కార్యదర్శి ధనంజయ రెడ్డి మద్యం కొనుగోలు వ్యవస్థల్లో మాన్యువల్ మార్పులు చేయాలని అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు సిట్, ఈడీ దర్యాప్తులో తేలింది.ఈ మొత్తం కుంభకోణానికి రాజ్ కేసిరెడ్డి ప్రధాన సూత్రధారి అని ఈడీ గుర్తించింది. ఏపీఎస్‌బీసీఎల్ అధికారులను తన గుప్పిట్లో పెట్టుకుని, మాన్యువల్ ప్రొక్యూర్‌మెంట్ సిస్టమ్ ద్వారా కొన్ని బ్రాండ్లకు అధిక ధరలు కల్పించి భారీగా కిక్‌బ్యాక్‌లు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సుమారు ?3,200 కోట్ల నేరపూరిత ఆదాయాన్ని ఆదన్, లీలా డిస్టిలరీస్, ఇతర రియల్ ఎస్టేట్ సంస్థల ద్వారా మనీలాండరింగ్ చేశారని, కుటుంబ సభ్యుల పేర్లతో ఆస్తులు కొనుగోలు చేసి అసలు యాజమాన్యాన్ని దాచిపెట్టారని ఈడీ తన నివేదికలో వెల్లడించింది.వీరితో పాటు ఓఎస్‌డీ కృష్ణమోహన్ రెడ్డి మధ్యవర్తిగా వ్యవహరించగా, ట్యాగ్ డెవలపర్స్ యజమాని తాళ్ల అవినాష్ గౌడ్, ముప్పిడి అవినాష్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి వంటి వారు నిధుల మళ్లింపు, తయారీదారులతో సమన్వయం వంటి కీలక బాధ్యతలు నిర్వహించినట్లు ఈడీ సోదాల్లో ఆధారాలు లభించాయి. ఈ పరిణామాలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా పెను సంచలనం సృష్టిస్తున్నాయి.

ఇదివరకే 442 కోట్లు జప్తు చేసిన ఈడీ

గత ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా జరిగిన భారీ మద్యం కుంభకోణంలో ఈడీ 442 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను ఇటీవల జప్తు చేసింది. మద్యం సేకరణ, సరఫరా, విక్రయాల్లో నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల గండి కొట్టారని ఈడీ తన దర్యాప్తులో నిర్ధారించింది. డిజిటల్ చెల్లింపులను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టి, కేవలం నగదు రూపంలోనే లావాదేవీలు నిర్వహించడం ద్వారా భారీ ఎత్తున నల్లధనం పోగుచేశారని గుర్తించారు. ఈ అక్రమ నిధులను వివిధ బినామీ సంస్థల ద్వారా స్థిరాస్తులుగా మార్చినట్లు ఆధారాలు లభిస్తున్నాయి. ఈ కుంభకోణంలో రాజ్ కసిరెడ్డి, వాసుదేవ రెడ్డిలు కీలక పాత్రధారులుగా ఉన్నారని ఈడీ పేర్కొంది. గత ప్రభుత్వంలో వీరు రాష్ట్ర మద్యం పాలసీని తమకు అనుకూలంగా మార్చుకుని అక్రమాలకు తెరలేపారు. తమకు కావాల్సిన కంపెనీలకే మద్యం సరఫరా కాంట్రాక్టులు దక్కేలా చేయడం, తక్కువ నాణ్యత కలిగిన మద్యాన్ని సామాన్యులకు అధిక ధరలకు విక్రయించడం ద్వారా వచ్చిన వేల కోట్ల కమిషన్లను దారి మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ వ్యవస్థలను అడ్డం పెట్టుకుని సాగించిన ఈ భారీ దోపిడీలో బినామీ కంపెనీల నెట్‌వర్క్ కీలకంగా మారిందని ఈడీ గుర్తించింది. మద్యం సిండికేట్లుగా ఏర్పడి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, వ్యక్తిగత లాభాల కోసం ప్రజల ఆరోగ్యాన్ని కూడా పణంగా పెట్టారని ఈడీ పేర్కొంది. ఈ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారనే అంశంపై ఈడీ అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

================

## విపరీతమైన ఎండలు..

# తీసుకోవలసిన జాగ్రత్తలు

### ఏపీఎస్ఆర్టీసీ డిస్టిక్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శ్రీనివాసులు మరియు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోజా రమణి

ఎమ్మిగనూరు ఏప్రిల్ 26

ఎమ్మిగనూరు పట్టణంలో ఏపీఎస్ఆర్టీసీ డిపోలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో డిస్టిక్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శ్రీనివాసులు గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి పి టీ ఓ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నందువల్ల తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉద్యోగాలు చేయాలని అలాగే మనకున్న బస్సులను ఎప్పటికప్పుడు మెకానికులు రిపేరు చేస్తూ డ్రైవర్ కండక్టర్లకు లైన్లో ఇబ్బంది కలగకుండా చేయాలని కోరారు.. కర్నూలు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోజా రమణి గారు పాల్గొని విపరీతమైన ఎండలు ఉండడం వల్ల ఎక్కువగా డ్యూటీలు చేస్తున్న డ్రైవర్లు కండక్టర్లు తమ ఆరోగ్యంపై ధ్యాస ఉంచాలని ఎక్కువగా నీళ్ళు తగుతూ ఉండాలని ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ డ్యూటీలను చేయాలని డ్యూటీలలో ఏ టెన్షన్ పెట్టుకోకుండా పనిచేస్తూ ఏపిఎస్ఆర్టిసి కి ఆదాయాన్ని పెంచే దిశగా అడుగులు వేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీ మద్దిలేటి నాయుడు పాల్గొని ఈమధ్య కాలంలోనే మన డిపోలో ముగ్గురు కండక్టర్లు ఒక డ్రైవరు చనిపోవడం జరిగిందని ఆరోగ్యాలు



జాగ్రత్తగా ఉంచుకుని డ్యూటీలు చేయాల్సిన బాధ్యత తమపైనే ఉంటుందని తమరి వెనక కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని పని చేయాలని కోరారు. అదేవిధంగా మనకు స్టేట్ గవర్నమెంట్ లో ఏపీఎస్ఆర్టీసీ ఉన్నందువల్ల స్టేట్ గవర్నమెంట్ల శరీ ప్యాకేజీ నందు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రతి ఒక్కరి శాలరీలు ఉంటాయని మన ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ గారు మాట్లాడి తక్కువ ఖర్చులో ఇన్సూరెన్స్ చేసుకునేటట్లు సమకూర్చినట్లు తెలిపారు. సాధ్యమైనంత వరకు ప్రతి సభ్యులు ఇన్సూరెన్స్ చేసుకోవడం వల్ల ఆరోగ్యం బాగా లేకపోయినా ప్రైవేటు హాస్పిటల్స్ లో చూపించుకున్న మనకు డబ్బు ఖర్చు ఉండదని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎమ్మిగనూరు డిపో కమిటీ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 'హథీరాంజీ మఠం భూములు కాపాడండి

## మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు

తిరుపతి ఏప్రిల్ 26

వేల కోట్ల విలువజేసే హథీరాంజీ మఠం భూములు హారతి కర్పూరంలా కరిగిపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ కళ్లప్పగించి చూస్తూన్నాయని, ఫిర్యాదు చేయాల్సిన హథీరాంజీ మఠం సిబ్బంది, కస్టోడియన్ అర్జునదాస్లు మిన్నకుండి పోయారు.ఇటీవల ఆక్రమణకు గురై, నిర్మాణాలు సాగిస్తున్న సర్వే నెం : 13 గాంధీపురంలోని మఠం భూములలో హథీరాంజీ ఉద్యోగులు మఠం భూములలో ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బోర్డు నాటితే రాత్రికి రాత్రి కబ్జాదారులు మఠం భూములలో బోర్డును పీకి పారేసినా పోలీసులకు ఫిర్యాదు చేయలేని దుస్థితిలో హథీరాంజీ మఠం ఉంది. ఈ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం ఉన్నతాధికారులతో మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.హథీంరాజీ మఠం భూములు పరిరక్షణకై 1994లో నాటి ముఖ్యమంత్రి ఎన్టి రామారావు గారు, సిపిఎం శాసన సభా పక్షం నేత బోడెపూడి వెంకటేశ్వర రావు సూచనతో ముత్తా గోపాల క్రిష్ణ అధ్యక్షతన శాసనసభా కమిటీని ఏర్పరిచారు. కమిటీలో నాటి అల్లూరు శాసన సభ్యులు జక్కా వెంకయ్య కీలకంగా వ్యవహరించారు. సిపిఎం పార్టీ కృషి ఫలితంగా శాసన సభా కమిటి ఏర్పాటు కావటమే కాకుండా, ముక్తేశ్వర రావును కస్టోడియన్గా నిర్ణయించి హథీరాంజీ మఠం ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా మ్యాపింగ్ చేయబడింది. తిరుపతి నగర నడిబొడ్డున తీర్థకట్ట వీధిలో వందలకోట్లు విలువ చేసే పుష్పతోట అన్యాక్రాంతం కాకుండా సిపిఎం కాపాడింది. ఆ తరువాతి కాలంలో సిపిఎం పోరాట ఫలితంగా మహారాష్ట్రలో 296 ఎకరాలు, తమిళనాడులో 162 ఎకరాలు, ఎపిలో 1634 ఎకరాలు ఆస్తులు, ఇతర అనేక ప్రాంతాలలో ఉన్న ఆస్తులకు రికార్డును తయారు చేశారు. నాడు నియమితులైన ఉన్నతాధికారి ముక్తేశ్వర రావు గారి కృషి కారణంగా వేలకోట్ల విలువ చేసే హథీరాంజీ ఆస్తులు




పరిరక్షించబడ్డాయి.వాస్తవ పరిస్థితి ఇది కాగా ఇటీవలి కాలంలో హథీరాంజీ మఠం భూముల ఆక్రమణలకు ప్రభుత్వ పెద్దలు, అధికార పార్టీ నేతలు, రియల్టర్లు, పోలీసులు సంయుక్తంగా పాల్పడుతున్నారు. ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మఠం భూమిలో గత ప్రభుత్వ హయాం నుంచి నేటి వరకూ దర్జాగా భూములు ఆక్రమించుకోవటమే కాక, ఇందులో పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు, అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలు బరితెగించి విల్లాలు నిర్మించుకుంటున్నా అటువేపు కన్నెత్తి చూసే సాహసం సంబంధిత అధికారులు చేయలేకున్నారు. ఎంకె నాయుడు కాలనీలో యదేచ్ఛగా ఆక్రమణలు సాగిపోతున్నాయి. సర్వే నెం : 242/బిలో, సర్వే నెం : 242, సర్వే నెం : 145, సర్వే నెం : 147-1 తదితరాలలో వందల ఎకరాలు భూములు అన్యాక్రాంత మయ్యాయి. ప్రశ్నించిన మఠం అధికారులను కూటమి ప్రభుత్వ హయాంలో బట్టలు ఊడదీయించి, మోకాళ్లపై కూర్చుని పెట్టి కబ్జాదారులు బెదిరింపులకు గురి చేసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవటం దారుణం.మఠం భూములు ప్రజలకు, ప్రభుత్వానికి, మఠానికి, టిటిడికి ఉపయోగపడకుండా ఆక్రమణ దారులు వందల కోట్లు సంపాదించుకోవటానికి వనరుగా మారిపోయింది. మఠం భూములను రాష్ట్ర ప్రభుత్వం కాపాడి ప్రజోపయోగంగా మార్చాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. లేని పక్షంలో మఠం భూములను ప్రజోపయోగంగా మార్చటానికి సిపిఎం ప్రత్యక్ష కార్యాచరణను నిర్ణయించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాము. తిరుపతి యశోదానగర్లోని వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, కందారపు మురళి, టి.సుబ్రమణ్యం, ఎ.పుల్లయ్య, ఎస్.జయచంద్రలు పాల్గొన్నారు.



## 'మైసా' కోసం
# రష్మిక భారీ యాక్షన్!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ చిత్ర యూనిట్ కేరళలో కీలకమైన 15 రోజుల యాక్షన్ షెడ్యూల్‌ను ప్రారంభించింది. ఈ షెడ్యూల్‌లో రష్మికపై హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేకంగా స్టంట్ అండ్ కంబాట్ బూట్ క్యాంప్‌లో పాల్గొన్నారు. చేతులతో పోరాటం, అధునాతన స్టంట్ టెక్నిక్స్ వంటివి నేర్చుకున్నారు. ఈ శిక్షణ తర్వాతే ఆమె కేరళ షెడ్యూల్‌లో జాయిన్ అయ్యారు. ఈ చిత్రంలో రష్మిక ఒక గోండు తెగకు చెందిన యువతి పాత్రలో కనిపించనున్నారు. శారీరక దృఢత్వంతో పాటు భావోద్వేగాలను కూడా పండించాల్సిన పాత్ర ఇది. భారతీయ సినిమాలో మహిళా ప్రధాన యాక్షన్ చిత్రాలకు కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసేలా ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు చిత్ర బృందం చెబుతోంది.

## పెళ్లి మోసం ఆరోపణలు
## క్లారిటీ ఇచ్చిన
# అషురెడ్డి



తనపై వచ్చిన ఆరోపణలపై నటి అషురెడ్డి స్పందించారు. తన ప్రమేయం లేకుండా తన గురించి వార్తలు రాసినా, తప్పుడు ప్రచారం చేసినా లీగల్ యాక్షన్ తప్పదంటూ హెచ్చరించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తన కుమారుడిని పెళ్లి చేసుకుంటానని చెప్పి అషు మోసం చేసిందంటూ హైదరాబాద్ షేక్‌పేట్ వాసి యెనుముల సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.9.35 కోట్ల విలువ చేసే నగదు, బంగారం, ఫ్లాట్‌లు, వాహనాలను తన పేరుపై రిజిస్టర్ చేయించుకుందని ఆయన ఆరోపించారు. సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 'ది కేరళ స్టోరీ 2' ఓటీటీ రిలీజ్ డేట్‌లో మార్పు..
## వారం ముందే స్ట్రీమింగ్



'ది కేరళ స్టోరీ 2' ఓటీటీ విడుదల తేదీలో మార్పు చోటుచేసుకుంది. ఈ చిత్రం మే 8 నుంచి తమ ప్లాట్‌ఫామ్‌పై స్ట్రీమింగ్ అవుతుందని ప్రకటించిన 'జీ 5' సంస్థ.. రిలీజ్ డేట్‌ను మార్చింది. మే 1 నుంచే తెలుగు ఆడియోలోనూ అందుబాటులో ఉంటుందని తెలిపింది. 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా రూపొందిన 'ది కేరళ స్టోరీ 2' కూడా వివాదాల నడుమ థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఉల్కా గుప్త, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో కామాఖ్యా నారాయణ్ సింగ్ తెరకెక్కించారు. ఈ సినిమా కథేంటంటే?: స్వతంత్ర భావాలు కలిగిన నేటితరం అమ్మాయిలు సురేఖ (ఉల్కా గుప్త), దివ్య (అదితి), నేహా (ఐశ్వర్య). కేరళకు చెందిన సురేఖ యూపీఎస్సీకి సిద్ధమవుతూ ఉంటుంది. జర్నలిస్ట్ సలీమ్ (సుమిత్ గహ్లోవత్)తో ఏర్పడిన పరిచయం లివింగ్ ఇన్ రిలేషన్‌కు దారితీస్తుంది. దివ్యకు సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా రాణించాలని కోరిక. లైక్‌లు, షేర్‌ల కోసం ఆమె చేసే నృత్యాలను తల్లిదండ్రులు ప్రోత్సహించరు. అదే సమయంలో పరిచయమైన రషీద్ (యుక్తమ్) ఆమెను ప్రేమిస్తున్నానని చెబుతూ, జీవితంలో అన్ని విషయాల్లో అండగా ఉంటానంటూ భరోసా ఇస్తాడు. ఇక జావెలెన్ త్రో రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణిస్తూ.. జాతీయ స్థాయి పోటీలకు సిద్ధమవుతుంటుంది నేహా. ప్రేమ పేరుతో ఆమెను తనవైపు తిప్పుకొని, దిల్లీలో ప్రఖ్యాత శిక్షకుడితో ట్రైనింగ్ ఇప్పిస్తానని మాయమాటలు చెబుతాడు రాజు అలియాస్ ఫైజన్. ఇలా ముగ్గురు అమ్మాయిలు తల్లిదండ్రుల మాటలను పెడచెవిన పెట్టి ప్రేమించిన వారితో వెళ్లిన తర్వాత ఏం జరిగింది? రోజులు గడుస్తున్నకొద్దీ ఆ ప్రేమే ఓ పెద్ద మోసమని తెలుసుకున్నాక వాళ్లు తీసుకున్న నిర్ణయం ఏంటి? అన్నది ఈ సినిమా కథ.

# సినిమా




## అందుకే మమితా బైజు
## నటించదనుకున్నా: 'కర' దర్శకుడు


'పోర్ తొళిల్'తో ప్రేక్షకులను థ్రిల్ చేసిన దర్శకుడు విఘ్నేశ్ రాజా. ధనుష్ హీరోగా ఆయన తెరకెక్కించిన సినిమా 'కర'. ఈ నెల 30న తెలుగులోనూ విడుదల కానుంది. ఈ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో హీరోయిన్ ఎంపిక గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ''కర'లో ఫిమేల్ లీడ్‌గా తొలుత చైత్ర జె. ఆచార్‌ను ఎంపిక చేశాం. లుక్‌టెస్ట్ కూడా నిర్వహించాం. కానీ, శశికుమార్ 'మై లార్డ్' చిత్రంలోనూ అలాంటి లుక్‌తోనే నటించానని చైత్ర చెప్పారు. 'కర' కన్నా ముందే ఆ మూవీ రిలీజ్ ప్లాన్ చేశారు. రెండు సినిమాల్లోని హీరోయిన్ గెటప్పు సేమ్ అనుకుంటారన్న ఉద్దేశంతో.. తర్వాత మమితా బైజును సంప్రదించా. 'ఆమె ఇప్పటి వరకూ అన్నీ హుషారైన రోల్స్ ప్లే చేసింది. మన సినిమాలోని పాత్ర అందుకు పూర్తి భిన్నంగా ఉంటుంది. నటించదేమో' అని కథ చెప్పిన తర్వాత అనుకున్నా. కానీ, ఆమె నటిస్తానని చెప్పడంతో సర్‌ప్రైజ్ అయ్యా'' అని దర్శకుడు పేర్కొన్నారు. 'సప్త సాగరాలు దాటి: సైడ్ బి', '3 బీహెచ్‌కే'లాంటి సినిమాల్లో కీలక పాత్రలు పోషించిన నటి చైత్ర. 'ప్రేమలు', 'డ్యూడ్' చిత్రాలతో మెప్పించిన హీరోయిన్ మమిత.

## చరణ్-బుచ్చిబాబు
## తుపానుకు ముందు ప్రశాంతత!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, 'ఉప్పెన' ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రాబోతున్న 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించి దర్శకుడు బుచ్చిబాబు సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. రామ్ చరణ్‌తో కలిసి ఉన్న కొన్ని ఫోటోలను ఆయన పంచుకున్నారు. ఈ ఫోటోలలో రామ్ చరణ్, బుచ్చిబాబు ఎంతో ఉత్సాహంగా, నవ్వుతూ కనిపించారు. ఈ ఫోటోలకు "తుపానుకు ముందు ప్రశాంతత" అని క్యాప్షన్ జోడించడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అంతేకాకుండా, "నాకు ఇష్టమైన పోజులో నా ఫేవరెట్ సర్.. లవ్ యూ సర్" అంటూ రామ్ చరణ్‌పై బుచ్చిబాబు తన అభిమానాన్ని చాటుకున్నారు. ప్రస్తుతం 'పెద్ది' షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ సినిమాను జూన్‌లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 'ఆర్ఆర్ఆర్'తో ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిన రామ్ చరణ్, తొలి సినిమా 'ఉప్పెన'తోనే బ్లాక్‌బస్టర్ అందుకున్న బుచ్చిబాబు కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ఇండస్ట్రీలోనూ, అభిమానుల్లోనూ అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుండగా.. సినిమా అప్‌డేట్స్ కోసం మెగా అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు.



## దిల్ రాజు రివీల్ చేసిన
## 'గాయపడ్డ సింహం' విశేషాలు




నటుడిగా, దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తరుణ్ భాస్కర్, హీరోగా నటించిన తాజా చిత్రం 'గాయపడ్డ సింహం'. ఈ సినిమా మే 1న థియేటర్లలోకి రానున్న నేపథ్యంలో నిన్న హైదరాబాద్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు, హీరో దుల్కర్ సల్మాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ సినిమాపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దిల్ రాజు మాట్లాడుతూ... "పవన్ సాదినేని ఈ సినిమా కాన్సెప్ట్ చెప్పగానే చాలా బాగా నచ్చింది. వెంటనే ఈ సినిమా కొనేశాను. కానీ, సినిమా చూసేవరకు ఒక టెన్షన్ ఉండేది. ఓవర్ కాన్ఫిడెన్స్‌తో కొనేశామా అనిపించింది. నాలుగు రోజుల క్రితమే సినిమా చూశాను. చూస్తున్నంత సేపు నవ్వుతూనే ఉన్నాను. ఇది చిన్న కాన్సెప్ట్ బేస్డ్ సినిమా. 35 ఏళ్ల క్రితం వచ్చిన జేడీ చక్రవర్తి 'మనీ' లాంటిది. ఇటీవల వచ్చిన 'జాతిరత్నాలు' కూడా ఒక చిన్న ఐడియాతో వచ్చి పెద్ద విజయం సాధించింది. ఈ సినిమా కూడా అదే కోవలోకి వస్తుంది" అని అన్నారు. సినిమాలోని కీలక అంశాలను పంచుకుంటూ... "ఈ సినిమాలో ఒకరు కాదు, ఇద్దరు హీరోలు ఉన్నారు. తరుణ్ భాస్కర్‌తో పాటు ట్రంప్ కూడా హీరోనే. ఆ కాన్సెప్ట్ చాలా బాగా రాసుకున్నారు. సెకండాఫ్‌లో ప్రభాస్, మహేశ్ బాబు, యష్, అర్జున్ రెడ్డి వంటి స్టార్ హీరోల రిఫరెన్సులతో ఐదు ఎపిసోడ్స్ డిజైన్ చేశారు. అవి థియేటర్‌లో ప్రేక్షకులను విపరీతంగా ఎంటర్‌టైన్ చేస్తాయి. ఆ ఎపిసోడ్స్ కనుక వర్కవుట్ అయితే, ఇది మరో 'జాతిరత్నాలు' అవడం ఖాయం. శ్రీవిష్ణు క్యామియో, జేడీ చక్రవర్తి నటన సినిమాకు అదనపు బలం" అని దిల్ రాజు వివరించారు.

# ఆల్కహాల్‌పై కంట్రోల్ తప్పుతున్నారా?.!



మద్యం విపరీతంగా తాగడం వల్ల చాలా అనారోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అది మెదడును తీవ్రంగా ప్రభావితం చేస్తుందంటున్నారు. ఆల్కహాల్ వల్ల మెదడులోని ఐదు ముఖ్యమైన ప్రాంతాలు ప్రభావితమవుతున్నాయి. అవేంటో తెలుసుకుందాం.





### న్యూరో ట్రాన్స్ మీటర్ యాక్టివిటీ


న్యూరోట్రాన్స్‌మీటర్లు మెదడులోని నరాల సందేశాల మార్పిడిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఆల్కహాల్ ఈ న్యూరోట్రాన్స్‌మీటర్ల పనితీరును మారుస్తుంది. ఇది ఆలోచనా శక్తిని తగ్గిస్తుంది.

### మెదడు నిర్మాణం

అతిగా మద్యం తాగడం వల్ల మెదడు నిర్మాణంలో మార్పులు వస్తాయి. ఇది మెదడు కణజాల పరిమాణాన్ని తగ్గిస్తుంది. ద్రవంతో నిండిన మెదడు జఠరికల పరిమాణాన్ని పెంచుతుంది. ఫలితంగా వ్యక్తి ఆలోచనా సామర్థ్యం బలహీనపడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, నిర్ణయం తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది.

### న్యూరోకెమికల్ అసమతుల్యత

ఆల్కహాల్ ఎక్కువ తీసుకోవడం వల్ల న్యూరోట్రాన్స్‌మీటర్ల సున్నితమైన సమతుల్యత దెబ్బతింటుంది. ఈ అసమతుల్యత డిప్రెషన్, ఆందోళన వంటి మానసిక వ్యాధులకు దారితీస్తుంది. అలాగే ఇది స్వీయ నియంత్రణను తగ్గిస్తుంది.



### మెసోలింబిక్ మార్గం

ఆల్కహాల్ డోపమైన్ స్థాయిలను పెంచడం ద్వారా మెదడు మెసోలింబిక్ వ్యవస్థను సక్రియం చేస్తుంది. ఇది ఆనందం ఉద్దీపన అనుభూతిని కలిగిస్తుంది. కాలక్రమేణా ఈ రివార్డ్ మార్గాలు పదేపదే మద్యం తాగడంతో సున్నితంగా మారతాయి.


### మెదడు పనితీరు

ఆల్కహాల్ సమస్య పరిష్కారానికి తీసుకునే చర్యలను ప్రభావితం చేస్తుంది. ఇది సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. రిస్క్ తీసుకునే ప్రవర్తనను పెంచుతుంది.

# పిల్లలు హైట్ పెరగాలంటే..

ప్రస్తుత జనరేషన్‌లో తల్లిదండ్రులు తమ పిల్లల గురించి చాలా శ్రద్ధ తీసుకోవాలి. వారు పుట్టినప్పటి నుంచి పెరిగేదాకా జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి. కొంతమంది పిల్లలు వయసుకు తగ్గట్లుగా హైట్ పెరగరు. దీనికి అనేక కారణాలు ఉంటాయి. ముందుగా పిల్లలకి సరైన పోషకాహారం లభిస్తుందో లేదో గమనించాలి. పోషక విలువలు అందించకపోతే బిడ్డ ఎదుగుదల ఆగిపోతుంది. ఈ రోజుల్లో పిల్లలు ఫాస్ట్, జంక్ ఫుడ్స్ తినడానికి ఇష్టపడుతున్నారు. కానీ ఇవి ఆరోగ్యానికి మంచిది కాదు. పిల్లలు హైట్ పెరగడానికి కొన్ని ఆహారాలు అందించాలి.






### పాలు

పాలలో అన్ని రకాల పోషకాలు ఉంటాయి. పాలు సంపూర్ణ ఆహారం అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇందులో ఉండే క్యాల్షియం, ప్రొటీన్ పిల్లల ఎముకలు, కండరాల అభివృద్ధికి తోడ్పడతాయి. పిల్లలకు ఉదయం సాయంత్రం పాలు తాగేలా చూసుకోవాలి.

### గ్రీన్ లీఫీ వెజిటబుల్స్

కొంతమంది పిల్లలు ఆకు కూరలు తినడానికి ఇష్టపడరు. బదులుగా ఆయిల్, జంక్ ఫుడ్‌ను ఇష్టపడతారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆకుపచ్చ కూరగాయలను తినిపించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇందులో ఐరన్, మెగ్నీషియం, ఫైబర్, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె ఉంటాయి. ఇవి పిల్లల ఎత్తును పెంచడంలో సాయపడుతాయి.


### పండ్లు

అన్ని వయసుల వారు పండ్లు తినమని సలహా ఇస్తారు. ఎందుకంటే ఇవి ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ రోజు నుంచే పిల్లలకు పండ్లు తినిపించడం అలవాటు చేయండి.

### గుడ్డు

గుడ్లలో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. పిల్లలకు అల్పాహారంలో ఉడికించిన గుడ్లను తప్పక తినిపించాలి. ఇందులో ప్రొటీన్‌తోపాటు, పిండి పదార్థాలు, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరం పెరుగుదలపై పాజిటివ్ ప్రభావాన్ని చూపుతుంది.

# లివర్ డ్యామేజ్ లక్షణాలు ఇవే..




లివర్ శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవం. బాడీలో జరిగే అన్ని పనుల్లో దీని సహకారం ఉంటుంది. ఇది శరీరంలోని మలినాలను బయటికి పంపిస్తుంది. అయితే కొన్ని కారణాల వల్ల లివర్ డ్యామేజ్ అవుతుంది. కానీ డ్యామేజ్ లక్షణాలు తొందరగా బయటపడవు. ఆలస్యంగా తెలియడం వల్ల అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. ఆల్కహాల్ తాగేవారిలో లివర్ వ్యాధులు ఎక్కువగా వస్తాయనడంలో సందేహం లేదు. కానీ వైరల్ ఇన్ఫెక్షన్, ఊబకాయం, జన్యు కారణాల వల్ల కూడా లివర్ సమస్యలు ఏర్పడుతాయి. ఇలాంటి సందర్భంలో వాటిని ముందుగా గుర్తించడం అవసరం. అలాంటి వాటి గురించి ఈ రోజు తెలుసుకుందాం.

### మలం రంగులో మార్పు

మలం మట్టి రంగులో మారితే లివర్ పనిచేయడం లేదని అర్థం. సిర్రోసిస్ వంటి వ్యాధులలో లివర్ వాపునకు గురవుతుంది. ఇది పొట్ట విస్తరణగా కారణమవుతుంది. పాదాలు, చీలమండల వాపు కూడా సంభవిస్తుంది. లివర్ వ్యాధి ఉన్న రోగులకు చర్మం కింద పిత్త లవణాలు పేరుకుపోవడం వల్ల నిరంతర దురద ఉంటుంది. ఈ దురద ఎక్కడైనా రావచ్చు కానీ అరచేతులు, అరికాళ్లలో ఎక్కువగా వస్తుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించి లివర్ టెస్ట్ చేయించుకోవాలి.

### అలసట, బలహీనత

నిరంతర అలసట, బలహీనత కాలేయ వ్యాధికి ప్రారంభ సంకేతాలు. ఇలాంటి సందర్భంలో వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. పొట్ట పైభాగంలో నొప్పి లివర్ వాపునకు సంకేతం. ఈ నొప్పి తేలికపాటి నుంచి తీవ్రంగా మారుతుంది. కొవ్వు పదార్థాలు తిన్న తర్వాత మరింత పెరుగుతుంది. లివర్ సమస్యల వల్ల మూత్రం రంగు మారుతుంది. ఈ స్థితిలో మూత్రం రంగు టీ రంగు లేదా గోధుమ రంగులోకి మారుతుంది.



# మత్తులో వాహనం.. మృత్యువుకు ఆహ్వానం!



* **మల్కాజ్‌గిరిలో ట్రాఫిక్ పోలీసుల 'స్పెషల్ డ్రైవ్'.. వారం రోజుల్లో 268 మంది చిక్కారు**
* **మద్యం తాగి ప్రాణాలు తీస్తే పదేళ్ల జైలు: డీసీపీ రాహుల్ రెడ్డి హెచ్చరిక**

మల్కాజ్‌గిరి, ఏప్రిల్ 26 (భారత శక్తి) : మద్యం మత్తులో స్టీరింగ్ పట్టి.. రహదారులపై మృత్యుపాశాలు విసురుతున్న మందుబాబుల ఆటకట్టించేందుకు మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. 'తాగి తోలితే తడిసిపోద్ది' అన్న చందంగా ప్రత్యేక తనిఖీలు చేపడుతూ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కొరడా ఝుళిపిస్తున్నారు. గడిచిన వారం రోజుల్లో (ఏప్రిల్ 1925) నిర్వహించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లో ఏకంగా 268 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడటం కలకలం రేపుతోంది.

**టూ-వీలర్లే టార్గెట్.. పీకలదాకా మత్తు!**

ఈ తనిఖీల్లో పట్టుబడిన వారి వివరాలను పరిశీలిస్తే విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. విచక్షణ కోల్పోయి వాహనాలు నడుపుతున్న వారిలో ద్విచక్ర వాహనదారులే అత్యధికంగా ఉన్నారు.

టూవీలర్స్:221
కార్లు:37
ఆటోలు:10


మత్తు ఏ స్థాయిలో ఉందంటే.. రక్తంలో ఆల్కహాల్ శాతం (BAC) పరీక్షించినప్పుడు 8 మందికి 301 mgకంటే ఎక్కువ మోతాదు ఉన్నట్లు తేలింది. సాధారణంగా ఉండాల్సిన పరిమితిని వీరు వందల రెట్లు దాటేసి రోడ్లపైకి రావడం గమనార్హం. మిగిలిన 235 మందిలో ఆల్కహాల్ శాతం 36 mg నుంచి 200 mg మధ్య నమోదైంది.

**కొత్త చట్టం.. కఠిన శిక్ష!**

మద్యం మత్తులో ప్రమాదాలు చేసి ఇతరుల ప్రాణాలు తీసే వారిపై ఇకపై కఠిన చర్యలు ఉంటాయని ట్రాఫిక్ డీసీపీ కె. రాహుల్ రెడ్డి స్పష్టం



> "మద్యం సేవించి వాహనం నడిపి ప్రాణాపాయం కలిగిస్తే, కొత్తగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత (BNS)2023లోని సెక్షన్ 105కింద కేసు నమోదు చేస్తాం. దీని ప్రకారం నేరం రుజువైతే 10 ఏళ్ల వరకు జైలు శిక్షపడుతుంది."
>
> **కె. రాహుల్ రెడ్డి, డీసీపీ (ట్రాఫిక్)**




చేశారు.

**కోర్టులో 'కౌంటర్'.. 16 మందికి జైలు**

పోలీసులు పట్టుకున్న నిందితులను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం కఠినమైన తీర్పులను వెలువరించింది. మొత్తం 167 కేసులను పరిష్కరించిన కోర్టు:

1. 16 మందికి జైలు శిక్ష:నేరం తీవ్రతను బట్టి వీరికి జైలుతో పాటు జరిమానా విధించింది.
2. 23 మందికి సామాజిక సేవ:జరిమానాతో పాటు రోడ్లపై ట్రాఫిక్ క్రమబద్ధీకరించడం వంటి సామాజిక పనులు చేయాలని ఆదేశించింది.
3. 128 మందికి భారీ జరిమానా:నిబంధనలు అతిక్రమించినందుకు కోర్టు భారీ ఫైన్లను విధించింది.

**ముగింపు:**

మద్యం తాగి వాహనం నడపడం కేవలం చట్టరీత్యా నేరమే కాదు.. అది మీ కుటుంబానికి, ఎదుటివారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిలిస్తుంది. ప్రయాణం సురక్షితంగా ఉండాలంటే మద్యం నుంచి దూరంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.




## పది రూపాయల కూర కోసం 'తల్వార్'తో దాడి : ఇద్దరికి తీవ్ర గాయాలు

అమీన్‌పూర్, ఏప్రిల్ 26 (భారత శక్తి) : కేవలం పది రూపాయల కూర విషయంలో తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలివానలా మారి, కత్తుల దాడికి దారితీసింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరంగూడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది.

**ఘటన వివరాలిలా ఉన్నాయి:**

అంబేద్కర్ కాలనీకి చెందిన జీవరత్నం అనే వ్యక్తి శనివారం రాత్రి స్థానిక 'ఓం శ్రీ సాయి కర్రీ పాయింట్'కు వెళ్లాడు. అక్కడ పది రూపాయలకే కూర ఇవ్వాలని పట్టుబట్టాడు. అందుకు కర్రీ పాయింట్ నిర్వాహకులు నిరాకరించడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఆగ్రహానికి లోనైన జీవరత్నం.. తన వద్ద ఉన్న తల్వార్‌తో కర్రీ పాయింట్‌లో పనిచేసే ఉదయ్ (27), అజయ్ (19) అనే సోదరులపై విచక్షణారహితంగా దాడి చేశాడు.

**ఆసుపత్రిలో చికిత్స:**

ఈ దాడిలో అన్నదమ్ములిద్దరి తలలకు తీవ్ర గాయాలయ్యాయి. రక్తపు మడుగులో పడి ఉన్న వారిని స్థానికులు గమనించి వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

**పోలీసుల దర్యాప్తు:**

ఘటనా స్థలానికి చేరుకున్న అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు జీవరత్నం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఒక చిన్న కారణంతో ఇంతటి దారుణానికి ఒడిగట్టడం స్థానికంగా కలకలం రేపింది.

## ఒంటరి తల్లి పార్థివ దేహానికి.. అంతిమ సంస్కారాలు..

* **పెద్దకొడుకుగా అన్నీ తానైన సురక్ష సేవా సంఘం**
* **పాడె నుండి చితి వరకూ... దగ్గరుండి..**
* **దహన సంస్కారాలు నిర్వహించిన సురక్ష సేవా సంఘం సభ్యులు**



ఎల్బీనగర్, ఏప్రిల్ 26 (భారత శక్తి): సొంత తల్లిదండ్రులను పోషించ లేక శ్మశాన వాటికల్లో వదిలి పెట్టి వెళ్లి పోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరో తెలియని.. ఓ మాతృమూర్తి మరణిస్తే, విషయం తెలుసుకుని ఆద్యంతం దగ్గరుండి కర్మ కాండలు జరిపించిన సురక్ష సేవా సంఘం సేవల పట్ల సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తుంది. విషయంలోకి వెళ్తే,నందనవనం దగ్గర ఓ మురికివాడలో ఒంటరిగా నివసిస్తున్న 80 ఏండ్ల కృష్ణవేణమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా లేవలేని పరిస్థితిలో ఉంది.ఈ మధ్యన ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన నిన్న రాత్రి అస్వస్థతకి గురవ్వడంతో కన్ను మూసింది.. పీపుల్స్ సర్వీసు అసోసియేషన్ సభ్యులు సారిక, హేమలత, స్వరూప బృందం ద్వారా విషయం తెలుసుకున్న సురక్ష సేవా సంఘం గ్రూపు సభ్యుల నుండి విరాళాలు సేకరించి మృతదేహానికి పాడె నుండి చితి పేర్చే వరకు ఆద్యంతం సొంత తల్లిలా భావించి వివి నగర్ శ్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపీ శంకర్ యాదవ్, పీపుల్స్ సర్వీస్ ప్రతినిధులు,సురక్ష సభ్యులు నరేష్ యాదవ్, జాన్ విక్టర్, పద్మ, విల్సన్ పాల్గొన్నారు.



## వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకల లో సింధు ఆదర్శ రెడ్డి

రామచంద్రాపురం ఏప్రిల్ 26 (భారత శక్తి ) : ఈరోజు భారతీ నగర్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జయంతి సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వి ఆదర్శ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది . వాసవి టెంపుల్ అధ్యక్ష కార్య వర్గ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయకమిటి సభ్యులు మమలను వేద పండితుల మధ్య శాలువాలతో సన్మానించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో మాజీ కార్పొరే టర్ సింధు ఆదర్శ రెడ్డి మరియు రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ మరియు గ్రంథాలయ కమిటీ మాజీ సభ్యుడు కుమార్ గౌడ్, జానీ ,సాయికుమార్ మరియు ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు నగేష్ మాజీ అధ్యక్షులు చందు డీలర్ ప్రకాష్ వీరేశం మురళి చాలామంది సభ్యులు పాల్గొని ఘనంగా సత్కరించడం జరిగింది.

## హిందూ సమ్మేళనంలో పాల్గొన్న ఈర్ల రాజు ముదిరాజ్



పటాన్‌చెరు, ఏప్రిల్ 26 (భారత శక్తి) : పటాన్‌చెరు నియోజకవర్గ అమీన్‌పూర్ మండలం బీరంగూడ డివిజన్ కిష్టారెడ్డి పేట్ దుర్గా నగర్ లో ఏప్రిల్ 25వ తేదీ సాయంత్రం నిర్వహించి న హిందూ సమ్మేళనంలో పాల్గొన్న ఈర్ల రాజు ముదిరాజ్ బిరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ మండలం బిరంగూడ డివిజన్ కిష్టారెడ్డిపేట్ దుర్గానగర్ కాలనీలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో పాల్గొన్న ఈర్ల రాజు ముదిరాజ్ బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈ కార్యక్రమంలో ఈర్ల రాజు మాట్లాడుతూ హిందూ సమ్మేలానికి విచ్చేసిన హిందూ బంధువులకు మరి ముఖ్యంగా మహిళా సోదరీమణులకు చిన్నారులకు హింద సమ్మేళన సమితి నాయకులకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు ఈ ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున హిందూ సమ్మేళనం కార్యక్రమం పార్టీలకు కులాలకు అతీతంగా హిందువులను ముందర పెట్టి రాష్ట్రీయ స్వయం సేవక్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా హిందువులను అందరినీ ఏకం చేయాలని ఆలోచనతో అందర్నీ ఆహ్వానించి ఇంత పెద్ద ఎత్తున కిష్టారెడ్డి పేట్ దుర్గా నగర్ లో ఈ యొక్క హిందూసమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు ఇలాంటి హిందూ సమ్మేలాన కార్యక్రమాలకు మా పూర్తి సాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ ప్రాంతంలో సనాతన ధర్మం గురించి మరియు దేశభక్తి పెంపొందించడానికి పెద్ద ఎత్తున కృషి చేస్తున్న రాష్ట్రీయ స్వయంసేక్ సంఘ్ కార్యకర్తలకు నాయకులకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు ఈర్ల రాజు ముదిరాజ్ బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అమీన్‌పూర్ మండలం పటాన్‌చెరు నియోజకవర్గం

## కరాటేలో మొదటి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన చిన్నారులు




ఎల్బీనగర్, ఏప్రిల్ 26 (భారత శక్తి): హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం నందు నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్ అటెండ్ లార్జెస్ట్ కరాటే డిస్ప్లే నందు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడంలో కొత్తపేటలో నివాసం ఉండే మీసాల భువనేష్, మీసాల జతిష్ భాగస్వామ్యులు అయ్యారు. ఈ గిన్నిస్ రికార్డు నందు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర లకు చెందిన పలువురు కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారులు మాట్లాడుతూ, గిన్నిస్ రికార్డు సాధించడం సంతోషంగా ఉందని, ఇది తమ మొదటి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అని భవిష్యత్తు లో మరింత కఠోర శ్రమతో మరెన్నో రికార్డులను నమోదు చేయడానికి కృషి చేస్తామని, చిన్ననాటి నుండే శిక్షణ ఇప్పించి నిరంతరం తమవెంట ఉండి నడిపిస్తున్న తల్లితండ్రులకు, శిక్షణలో మెళకువలు నేర్పించి మంచి మంచి అవకాశాలు ఏర్పాటు చేసిన కోచ్ మహేష్ నాయక్ కి అలాగే మహేష్, శివ ప్రసాద్ లకు ధన్యవాదాలు తెలియచేశారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి



పటాన్‌చెరు ఏప్రిల్ 26 (భారత శక్తి ) : ఇటీవల తన కార్యాలయంలో జారిపడి, స్వల్ప గాయాలకు గురై తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పటాన్‌చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ని శనివారం సాయంత్రం మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు తన సహచర ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, చింతా ప్రభాకర్ లతో కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజా సేవలో ఉంటూ... పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అనునిత్యం తపనపడే ఎమ్మెల్యే జిఎంఆర్ త్వరగా కోలుకొని.. ప్రజా సేవలోకి రావాలని ఆయన ఆక్షాక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, పాండురంగా రెడ్డి, విజయ్ కుమార్, అంజయ్య, శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్, సుప్రజా వెంకట్ రెడ్డి. గూడెం మధుసూదన్ రెడ్డి, పరమేష్ యాదవ్, అంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

**: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**




ఎల్బీనగర్, ఏప్రిల్ 26 (,భారత శక్తి): మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, ఎల్బీనగర్ జోన్ లో శనివారం నుండి క్రీడా వేసవి శిక్షణ శిబిరాలను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదుగా చత్రపతి శివాజీ ప్లేగ్రౌండ్ వనస్థలిపురం యందు వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణ శిబిరాలలో వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఎల్బీనగర్ జోన్లో 65 కేంద్రాలలో 11 క్రీడలకు అనగా బాక్సింగ్, క్రికెట్, వాలీబాల్, హాకీ, రోలర్ స్కేటింగ్, లాంగ్ టెన్నిస్, షటిల్, బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, ఫుట్బాల్, కరాటే, యోగ వంటి క్రీడలు నేర్పేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి చీఫ్ ఇంజనీర్ వి. అశోక్ రెడ్డి, హయత్ నగర్ సర్కిల్ ఇంచార్జ్ డిప్యూటీ కమిషనర్ ఎస్ రవీందర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్పోర్ట్స్ సెక్షన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' పూర్తి

హైదరాబాద్, ఏప్రిల్ 26 (భారత శక్తి): తెలంగాణలో సెన్సస్ 2027 ప్రక్రియ ఆదివారం అధికారికంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన వివరాలను అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా నమోదు చేసి, సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వయం నమోదు) ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఈ ప్రక్రియ మొదలైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లను కలిపి ఒకే యూనిట్‌గా ఈ జనగణన చేపడుతున్నారు. మే 10 వరకు ప్రజలు స్వచ్ఛందంగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఈ 15 రోజుల పాటు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. పౌరులు se.census.gov.in వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి, తమ వివరాలను సమర్పించవచ్చు. ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుంది. ఇందులో గృహ, వసతులు, ఆస్తులకు సంబంధించిన 33 ప్రశ్నలు ఉంటాయి. ఎలాంటి పత్రాలు అవసరం లేదని, 1520 నిమిషాల్లో ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు తెలిపారు. వివరాలు సమర్పించాక వచ్చే సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడీ (ఎస్ఈ ఐడీ)ని, వెరిఫికేషన్ కోసం వచ్చే సిబ్బందికి చూపించాల్సి ఉంటుంది. ఇది భారతదేశంలోనే మొట్టమొదటి పూర్తిస్థాయి డిజిటల్ జనగణన కావడం విశేషం. అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి సెన్సస్ కూడా ఇదే. ఈసారి కులగణన కూడా చేపట్టనున్నారు. మే 11 నుంచి జూన్ 9 వరకు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించే ప్రక్రియ ఉంటుంది. ఈ కార్యక్రమంలో సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళికేరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇక మా టైం మొదలైంది: కవిత

హైదరాబాద్, ఏప్రిల్ 26 (భారత శక్తి): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ ప్రయాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' పేరుతో కొత్త పార్టీని ప్రకటించిన ఆమె, ఆ తర్వాత చేసిన తొలి ట్వీట్ రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. 'మీ టైం పూర్తయ్యింది.. మా టైం మొదలైంది" అంటూ ఎక్స్‌లో ఆమె పోస్టు పెట్టారు. శనివారం హైదరాబాద్‌లోని మునీరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో కవిత తన పార్టీ పేరును అధికారికంగా ప్రకటించడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాజకీయాల్లో తన పార్టీ ఒక కొత్త శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తున్న కవిత, ఎట్టకేలకు సొంత పార్టీతో ప్రజల ముందుకు వచ్చారు. ఈ పరిణామంలో అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, తన తండ్రి కేసీఆర్ స్థాపించిన పార్టీ అసలు పేరు 'తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)'ని పోలి ఉండేలా 'తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్)' అని నామకరణం చేయడం. బీఆర్ఎస్ నుంచి వేరుగా, సొంత రాజకీయ అస్తిత్వం కోసం కవిత ఈ నిర్ణయం తీసుకోవడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆమె చేసిన ట్వీట్, ఎవరిని ఉద్దేశించిందనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి.

## అమెరికా అధ్యక్షులు.. ఆగని హింసా రాజకీయాలు

వాషింగ్టన్, ఏప్రిల్ 26: "ఇది ఒక ప్రమాదకరమైన వృత్తి" తనపై జరిగిన తాజా హత్యాప్రయత్నం గురించి ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చిన సమాధానం ఇది. శనివారం నాటి ఘటనతో కలిపి ట్రంప్‌పై ఇప్పటికి మూడుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. అమెరికా చరిత్రను పరిశీలిస్తే, అధ్యక్ష పదవిని చేపట్టడం కత్తిమీద సాములాంటిదని అర్థమవుతుంది. రాజకీయంగా తీవ్రంగా చీలిపోయిన ఆ దేశంలో ఎందరో అధ్యక్షులు ఇలాంటి దాడులను ఎదుర్కొన్నారు. వీరిలో నలుగురు ప్రాణాలు కూడా కోల్పోయారు.

**ట్రంప్‌ను వెంటాడుతున్న ప్రమాదం**

అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ఉన్న ట్రంప్‌ను ప్రమాదం నిరంతరం వెన్నాడుతూనే ఉంది. 2024 జులై 13న పెన్సిల్వేనియాలో జరిగిన ప్రచార సభలో ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. వేదికపై ఉన్న స్క్రీన్‌పై చార్ట్‌ను చూసేందుకు ఆయన తల తిప్పిన క్షణంలో, ఒక తూటా ఆయన చెవిని తాకుతూ దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆయన వెనుక నిలబడిన ఒక వ్యక్తి మరణించారు. సమీప భవనం నుంచి కాల్పులు జరిపిన దుండగుడిని సీక్రెట్ సర్వీస్ అధికారులు హతమార్చారు. ఈ భద్రతా లోపంపై అప్పట్లో పెద్ద దుమారమే రేగింది. ఈ ఘటన జరిగిన రెండు నెలలకే, సెప్టెంబర్ 15న ఫ్లోరిడాలోని ట్రంప్ గోల్ఫ్ కోర్స్ సమీపంలోని పొదల్లో రైఫిల్‌తో నక్కి ఉన్న ఒక వ్యక్తిని గుర్తించారు. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ కాల్పులు జరపడంతో అతను పారిపోయినా, తర్వాత పట్టుబడ్డాడు. విచారణ అనంతరం కోర్టు అతనికి జీవిత ఖైదు విధించింది. శనివారం ట్రంప్‌పై దాడి జరిగిన హిల్టన్ హోటల్‌కు కూడా ఒక చారిత్రక ప్రాధాన్యం ఉంది.

**గత అధ్యక్షులపై దాడుల చరిత్ర**

1981 మార్చిలో అప్పటి అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్‌పై ఇదే హోటల్ బయట హత్యాయత్నం జరిగింది. ఈ దాడిలో ఆయన ఊపిరితిత్తులకు తీవ్ర గాయమైంది. జోడీ ఫోస్టర్ అనే నటిని ఆకట్టుకోవడానికే రీగన్‌ను చంపాలనుకున్నానని నిందితుడు జాన్ హింక్లీ చెప్పడం అప్పట్లో సంచలనం సృష్టించింది. మానసిక స్థితి సరిగా లేదని నిర్ధారణ కావడంతో అతనికి శిక్ష పడలేదు. అధ్యక్ష పదవిలో ఉండి హత్యకు గురైన వారిలో జాన్ ఎఫ్. కెన్నడీ ఉదంతం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 1963 నవంబర్ 22న డల్లాస్‌లో ఓపెన్ కారులో వెళ్తుండగా, లీ హార్వే ఓస్వాల్డ్ అనే వ్యక్తి భవనంపై నుంచి కాల్పులు జరిపి ఆయన్ను హత్య చేశాడు. ఆ తర్వాత ఓస్వాల్డ్‌ను జాక్ రూబీ అనే వ్యక్తి కాల్చి చంపడం జరిగింది. మరో ఐదేళ్లకే కెన్నడీ సోదరుడు రాబర్ట్ కెన్నడీ కూడా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ఉండగానే హత్యకు గురయ్యారు. చరిత్రలో తొలిసారి హత్యకు గురైన అధ్యక్షుడు అబ్రహం లింకన్. బానిసత్వ నిర్మూలన కోసం అంతర్యుద్ధంలో దేశాన్ని నడిపించిన ఆయన, 1865 ఏప్రిల్ 18న వాషింగ్టన్‌లోని ఒక థియేటర్‌లో కాల్పులకు బలయ్యారు. ఆయన తర్వాత జేమ్స్ గార్‌ఫీల్డ్ (1881), విలియం మెకిన్లీ (1901) కూడా హత్యకు గురయ్యారు. ఇటీవలి కాలంలో 2023 మేలో సాయి వర్షిత్ కందుల అనే భారత సంతతి వ్యక్తి, అధ్యక్షుడు జో బైడెన్‌ను చంపి దేశాన్ని స్వాధీనం చేసుకుంటానని చెబుతూ వైట్‌హౌస్ బారియర్లను ట్రక్కుతో ఢీకొట్టాడు. అతనికి కోర్టు ఎనిమిదేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ ఘటనలన్నీ అమెరికా అధ్యక్ష పదవి ఎంతటి ప్రమాదకరమో స్పష్టం చేస్తున్నాయి.

## చెన్నై హైదరాబాద్ రైలులో అగ్నిప్రమాదం

ఆలేరు (యాదాద్రి భువనగిరి జిల్లా), ఏప్రిల్ 26 (భారత శక్తి): చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్తున్న చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. ఆలేరు రైల్వే స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలులోని S5 కోచ్ నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు రావడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. రైలు ఆలేరు స్టేషన్ పరిధిలోకి రాగానే S5 బోగీలో మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన ప్రయాణికులు చైన్ లాగి రైలును ఆపారు. ప్రాణభయంతో కొందరు ప్రయాణికులు రైలు నెమ్మదిస్తుండగానే కిందకు దూకేశారు. ఈ క్రమంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. అయితే, ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది, స్థానిక అగ్నిమాపక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. మంటలు ఇతర బోగీలకు వ్యాపించకుండా రైల్వే సిబ్బంది వెంటనే S5 కోచ్‌ను మిగతా రైలు నుంచి వేరు చేశారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై రైల్వే అధికారులు ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. ఈ ఘటనతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు తాత్కాలికంగా అంతరాయం కలిగింది.

## ఆకలితో అలమటించే దేశాల టాప్-10 జాబితాలో పాకిస్థాన్

ఇస్లామాబాద్, ఏప్రిల్ 26 : పొరుగు దేశం పాకిస్థాన్ తీవ్ర ఆహార సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రపంచంలో అత్యంత తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొంటున్న టాప్10 దేశాల జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని ఐక్యరాజ్యసమితి మద్దతుతో విడుదలైన ఒక నివేదిక వెల్లడించింది. "2026 గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్" పేరుతో విడుదలైన ఈ నివేదిక ప్రకారం, పాక్‌లో సుమారు 1.1 కోట్ల మంది ప్రజలు తీవ్రమైన ఆహార కొరతతో బాధపడుతున్నారు. పాకిస్థాన్‌లో ఈ దుస్థితికి తీవ్రమైన వాతావరణ పరిస్థితులే ప్రధాన కారణమని నివేదిక స్పష్టం చేసింది. ముఖ్యంగా 2025లో సంభవించిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదల వల్ల 60 లక్షల మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారని, పంట పొలాలు, మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొంది. దీనివల్ల ఆహార భద్రత ప్రమాదంలో పడింది. ఆహార కొరతతో బాధపడుతున్న 1.1 కోట్ల మందిలో, 93 లక్షల మంది 'సంక్షోభ' పరిస్థితుల్లో, 17 లక్షల మంది 'అత్యవసర' పరిస్థితుల్లో ఉన్నారని నివేదిక వర్గీకరించింది. బలూచిస్థాన్, సింధ్, ఖైబర్ పఖ్తుంఖ్వా వంటి ప్రాంతాలలో పోషకాహార లోపం కూడా తీవ్రంగా ఉన్నట్టు గుర్తించింది. అయితే, 2025 సంవత్సరానికి సంబంధించి పోషకాహార లోపంపై కచ్చితమైన గణాంకాలు అందుబాటులో లేవని నివేదిక తెలిపింది. 2026లో పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం 6 శాతానికి పెరిగే అవకాశం ఉందని, ఇది ఆహార వ్యవస్థపై మరింత ఒత్తిడి పెంచుతుందని నివేదిక అంచనా వేసింది. గతంలో 43 జిల్లాల్లో నిర్వహించిన సర్వేను ఈసారి 68 జిల్లాలకు విస్తరించడంతో, దేశంలోని ఆహార సంక్షోభం తీవ్రత మరింత స్పష్టంగా వెలుగులోకి వచ్చిందని పాకిస్థానీ పత్రిక 'డాన్' తన కథనంలో పేర్కొంది.

### ఢిల్లీ విమానాశ్రయంలో ప్రమాదం

## టేకాఫ్ రద్దు, ఆరుగురికి గాయాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (భారత శక్తి): ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పెను ప్రమాదం తృటిలో తప్పింది. ఢిల్లీ నుంచి జ్యూరిచ్ వెళ్లాల్సిన స్విస్ ఎయిర్‌లైన్స్ విమానం ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో టేకాఫ్ రద్దు చేసుకుంది. ఈ క్రమంలో విమానాన్ని అత్యవసరంగా ఖాళీ చేయిస్తుండగా ఆరుగురు ప్రయాణికులు గాయపడ్డారు. ఆదివారం తెల్లవారుజామున 1:08 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. LX147 విమానం రన్‌వేపై టేకాఫ్ కోసం వేగంగా వెళ్తుండగా ఇంజిన్‌లో సమస్యను సిబ్బంది గుర్తించారు. దీంతో వెంటనే టేకాఫ్‌ను నిలిపివేసి, ముందుజాగ్రత్త చర్యగా విమానాన్ని ఖాళీ చేయాలని నిర్ణయించారు. విమానంలో 232 మంది ప్రయాణికులు, నలుగురు చిన్నారులతో పాటు సిబ్బంది ఉన్నారు. ప్రయాణికులను ఎమర్జెన్సీ స్లైడ్ల ద్వారా కిందకు దించారు. ఈ తరలింపు ప్రక్రియలో ఆరుగురు ప్రయాణికులు గాయపడగా, వారిని చికిత్స కోసం మేదాంత ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై స్విస్ ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఘటనకు గల కారణాలను పూర్తిగా అర్థం చేసుకోవడానికి ఒక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది. విమానాన్ని పరిశీలించేందుకు ఢిల్లీకి తమ సాంకేతిక నిపుణుల బృందాన్ని పంపుతున్నామని ఎయిర్‌లైన్ పేర్కొంది. ప్రయాణికులందరికీ ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లు, హోటల్ వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించింది.

## పెంచలకోన బ్రహ్మోత్సవాలు.. సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

అమరావతి, ఏప్రిల్ 26 (భారత శక్తి): ముఖ్యమంత్రి చంద్రబాబును నెల్లూరు జిల్లా పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఆలయ పాలకమండలి ఛైర్మన్ తిరుపాల్ రెడ్డి సోమవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా, ఈ నెల 27 నుంచి మే 3వ తేదీ వరకు వైభవంగా జరగనున్న పెంచలకోన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు తప్పనిసరిగా రావాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. వారి వెంట వచ్చిన ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు చిత్రపటాన్ని బహూకరించారు. ఆహ్వానాన్ని స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యేను, ఆలయ ఛైర్మన్‌ను అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## బియ్యం, గుడ్లు కూడా కొనలేని దుస్థితి.. ఇరాన్లో ఆర్థిక విలయం

పశ్చిమ బెంగాల్‌లోని భబానీపూర్‌లో శనివారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యకర్తల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేసి వేదిక దిగివెళ్లడంతో ఈ గొడవలు ప్రారంభమయ్యాయి. భబానీపూర్‌లో టీఎంసీ, బీజేపీ సభలను కేవలం 100 మీటర్ల దూరంలోనే ఏర్పాటు చేశారు. మమతా బెనర్జీ ప్రసంగిస్తుండగా, సమీపంలోని బీజేపీ సభ నుంచి లౌడ్ స్పీకర్ల ద్వారా శబ్దాలు చేస్తూ తన సభకు ఉద్దేశపూర్వకంగా ఆటంకం కలిగిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ ఘటన అవమానకరంగా ఉందని పేర్కొంటూ ప్రజలకు క్షమాపణలు చెప్పి ప్రసంగాన్ని ముగించకుండానే వేదిక నుంచి నిష్క్రమించారు. ముఖ్యమంత్రి వెళ్లిపోయిన వెంటనే ఆగ్రహానికి గురైన టీఎంసీ కార్యకర్తలు నిరసనగా బీజేపీ సభా ప్రాంగణం వైపు దూసుకెళ్లారు. దీంతో ఇరువర్గాల మధ్య నినాదాల పర్వం మొదలై, అది కాస్తా ఘర్షణకు దారితీసింది. భద్రతా దళాలు వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చాయి. ఈ గందరగోళానికి మమతా బెనర్జీనే కారణమని సువేందు అధికారి ఆరోపించారు. కాగా, 2011 నుంచి మమతకు కంచుకోటగా ఉన్న భబానీపూర్ నియోజకవర్గంలో ఈ నెల 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## ట్రంప్‌పై కాల్పులు ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి

వాషింగ్టన్/న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరైన ఒక కార్యక్రమం వద్ద కాల్పుల ఘటన చోటుచేసుకోవడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనను ఖండిస్తూ, ప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదని స్పష్టం చేశారు. అధ్యక్షుడు ట్రంప్, ఆయన కుటుంబ సభ్యులు క్షేమంగా ఉన్నారన్న వార్త తనకు ఉపశమనం కలిగించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వాషింగ్టన్ డీసీలోని హిల్టన్ హోటల్‌లో శనివారం రాత్రి వైట్ హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్ వార్షిక విందు జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇతర కీలక ఉన్నతాధికారులు హాజరయ్యారు. అదే సమయంలో హోటల్ వద్ద తుపాకీ కాల్పుల శబ్దాలు వినిపించడంతో తీవ్ర కలకలం రేగింది. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై ట్రంప్ దంపతులతో పాటు ఉన్నతాధికారులను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం విందును రద్దు చేశారు. ఈ ఘటనపై ప్రధాని మోదీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "అధ్యక్షుడు ట్రంప్, ప్రథమ మహిళ, ఉపాధ్యక్షుడు క్షేమంగా, ఎలాంటి హాని జరగకుండా బయటపడ్డారని తెలిసి ఊరట చెందాను. వారి భద్రత, శ్రేయస్సు కోసం నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు లేదు. దానిని నిస్సందేహంగా ఖండించాలి" అని పోస్ట్ చేశారు. అటు ఈ ఘటనపై వైట్ హౌస్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడారు. పలు ఆయుధాలు ధరించిన ఓ వ్యక్తి సెక్యూరిటీ చెక్‌పాయింట్ వైపు దూసుకొచ్చాడని తెలిపారు. సీక్రెట్ సర్వీస్ సభ్యులు అతడిని అడ్డుకున్నారని చెప్పారు. ఆ దుండగుడు ఒక సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌పై కాల్పులు జరిపాడని, అయితే బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్ ధరించడం వల్ల అతను సురక్షితంగా ఉన్నాడని వివరించారు. ఆ ఏజెంట్ ప్రస్తుతం మంచి ఆరోగ్యంతో ఉన్నారని ట్రంప్ పేర్కొన్నారు. దాదాపు 50 గజాల దూరం నుంచి ఆ వ్యక్తి పరిగెత్తుకుంటూ వచ్చాడని ట్రంప్ తెలిపారు. నిందితుడిని 'మతిస్థిమితం లేని వ్యక్తి'గా పేర్కొన్నారు. అధికారులు అతడిని 'లోన్ వుల్ఫ్' (ఒంటరిగా దాడి చేసేవాడు)గా భావిస్తున్నారని, ఈ దాడికి ఒక్కడే పాల్పడ్డాడని చెప్పారు. ప్రస్తుతం నిందితుడు అదుపులో ఉన్నాడు.

## ఈసారి ప్లీనరీ లేదు.. ప్రతీచోట గులాబీ జెండాలు ఎగరాలన్న కేటీఆర్

- **బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాలు ఎగరేయాలని పిలుపు**
- **సోమవారం తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం**
- **వేసవి తీవ్రత దృష్ట్యా ప్లీనరీకి బదులు కార్యవర్గ సమావేశం**
- **ఆహ్వానం ఉన్నవారు మాత్రమే రావాలని నేతలకు కేటీఆర్ సూచన**
- **నియోజకవర్గాల్లోనే వేడుకలు జరపాలని కార్యకర్తలకు విజ్ఞప్తి**




హైదరాబాద్, ఏప్రిల్ 26 (భారత శక్తి): భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ జెండాలు ఎగరేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు పార్టీ నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన ఈ విషయం తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, నియోజకవర్గ కేంద్రాల్లో జెండా వందనం చేసి వేడుకలు జరపాలని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. వాస్తవానికి ప్లీనరీ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, ఇటీవల జగిత్యాలలో భారీ సభ నిర్వహించడం, ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఈసారికి కార్యవర్గ సమావేశానికే పరిమితం చేస్తున్నట్లు వివరించారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులకు మాత్రమే ఆహ్వానాలు పంపినట్లు పార్టీ స్పష్టం చేసింది. ఆహ్వానం ఉన్నవారు మాత్రమే తెలంగాణ భవన్‌కు రావాలని, మిగతా నాయకులు తమ తమ నియోజకవర్గాల్లోనే ఉండి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమం కోసం 2001లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించగా, 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. దేశవ్యాప్తంగా విస్తరించే ప్రణాళికతో 2022లో పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చారు. అయితే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది.

- గర్భస్రావం మందులతో ఆరు నెలల పసికందు చిదిమేత?
- భర్త అనుమతి లేకుండానే వైద్య ప్రక్రియ?
- బోడుప్పల్ అభయ హాస్పిటల్ ఎదుట బాధితుడి నిరసన
- ప్రేమ వివాహమే శాపమైందా.. అత్త కుట్రలో వైద్యుల పాత్ర ఎంత?

# అభయ హస్తం.. అమానవీయ కాండ!











బోడుప్పల్, ఏప్రిల్ 26 (భారత శక్తి దినపత్రిక) : ప్రాణాలు కాపాడాల్సిన వైద్యం.. పచ్చని సంసారంలో చిచ్చు పెట్టింది. ఆరు నెలలుగా తల్లి గర్భంలో ఎదుగుతున్న పసికందును నిబంధనల ఉల్లంఘనలతో చిదిమేశారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. మేడ్చల్ జిల్లా బోడుప్పల్‌లోని అభయ మల్టీ స్పెషాలిటీ ట్రస్ట్ హాస్పిటల్ వేదికగా జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. భార్యాభర్తల మధ్య గొడవలను ఆసరాగా చేసుకుని, అత్తతో చేతులు కలిపి వైద్యులు చేసిన 'నిర్లక్ష్యపు చికిత్స' ఓ ప్రాణాన్ని బలిగొందంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

### ప్రేమ బంధం.. కుటుంబ కలహం

జనగామ జిల్లా మరిగడి గ్రామానికి చెందిన పుట్టా దుర్గాప్రసాద్, శృతి ఏడాది క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. శృతి ప్రస్తుతం ఆరు నెలల గర్భిణీ. అయితే, వీరి వివాహం ఇష్టం లేని శృతి తల్లి, దంపతుల మధ్య తలెత్తిన చిన్నపాటి మనస్పర్ధలను అదునుగా తీసుకున్నారు. ఈ నెల 16న కుమార్తెను బోడుప్పల్‌లోని తన నివాసానికి తీసుకెళ్లారు. భార్యాభర్తలను శాశ్వతంగా విడదీయాలనే దురుద్దేశంతో, గర్భాన్ని తొలగించాలని నిర్ణయించుకున్నట్లు బాధితుడి ఫిర్యాదులో పేర్కొన్నారు.

### నిబంధనలు 'గాలి'కి.. వైద్యం 'గోప్యంగా'..

వైద్య చట్టాల ప్రకారం.. ఆరు నెలల గర్భాన్ని తొలగించడం అనేది తల్లి ప్రాణానికే ప్రమాదం. అటువంటిది భర్త అనుమతి లేకుండా, ఎటువంటి కౌన్సెలింగ్ నిర్వహించకుండానే అభయ హాస్పిటల్ వైద్యులు గర్భస్రావానికి మందులు ఇవ్వడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసుల ప్రమేయంతో వెలుగులోకి: భార్య ఆసుపత్రిలో ఉందని తెలుసుకున్న దుర్గాప్రసాద్.. మేడిపల్లి పోలీసులను ఆశ్రయించారు. ఈ నెల 20న పోలీసులతో కలిసి వెళ్లగా, ఆసుపత్రి సిబ్బంది హడావుడిగా శృతిని భర్తతో పంపించివేశారు. కానీ అప్పటికే ఇచ్చిన మందుల ప్రభావంతో 23వ తేదీన శిశువు గర్భంలోనే మృతి చెందింది.

### నిగ్గు తేలాల్సిన న్యాయ అంశాలు

ఈ కేసులో వైద్యులు మరియు శృతి తల్లిపై కింది న్యాయపరమైన సెక్షన్ల కింద విచారణ జరగాల్సిన అవసరం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు:

1. భారత శిక్షాస్మృతి (IPC) సెక్షన్ 313:మహిళ అనుమతి లేకుండా గర్భస్రావం చేయడం (దీనికి జీవిత ఖైదు వరకు శిక్ష ఉండవచ్చు).
2. IPC సెక్షన్ 315:శిశువు సజీవంగా పుట్టకుండా చేసే దురుద్దేశపూర్వక చర్య.
3. MTP చట్టం (2021 సవరణ) ఉల్లంఘన:24 వారాల గర్భాన్ని తొలగించాలంటే మెడికల్ బోర్డు లేదా ఇద్దరు నిపుణులైన వైద్యుల ధృవీకరణ ఉండాలి. కేవలం అత్త అంగీకారంతో మందులు ఇవ్వడం చట్టవిరుద్ధం.

### వైద్యం పేరిట వ్యాపారమా?

వైద్యో నారాయణో హరిః అన్న సూక్తికి విరుద్ధంగా, కొందరు వైద్యులు చేస్తున్న చర్యలు వృత్తికే మచ్చ తెస్తున్నాయి. బాధితుడికి న్యాయం జరగాలని, ఆసుపత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. "నా బిడ్డను నాకు కాకుండా చేసిన వారిని వదిలిపెట్టను" అంటూ దుర్గాప్రసాద్ చేసిన ఆర్తనాదాలు అక్కడి వారిని కదిలించాయి. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులను బోనులో నిలబెట్టాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉంది.



# ఘనంగా ప్రదీప్ రెడ్డి మౌనికల వివాహం

* చివరింత నరసింహారెడ్డి తో పాటు హాజరైన రాజకీయ ప్రముఖులు

తుర్కయంజాల్, ఏప్రిల్ 26 (భారత శక్తి) : మన్నెగూడలోని వీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ప్రదీప్ రెడ్డి, మౌనికల వివాహ వేడుక వైభవంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ వేడుకకు రాజకీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

### హాజరైన ప్రముఖులు:

వివాహ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి,పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు టేకుల సుధాకర్ రెడ్డి, ఇక్కే కొండల్ తదితరులు పాల్గొన్నారు. వీరంతా వధూవరులకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ఆవిర్భావ సభ

# దిగ్విజయానికి కృతజ్ఞతలు..

* కవితక్క నిర్ణయాలతో ప్రజల్లో కొత్త భరోసా: కప్పాటి. పాండురంగారెడ్డి



రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 26 (భారత శక్తి): తెలంగాణ రాజకీయాల్లో నూతన శకానికి నాంది పలుకుతూ మేడ్చల్‌లో నిర్వహించిన 'తెలంగాణ రాష్ట్ర సేన' (టీఆర్ఎస్) ఆవిర్భావ సభ చారిత్రాత్మక విజయం సాధించిందని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి పేర్కొన్నారు. సభను విజయవంతం చేసిన కార్యకర్తలు, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

### పేగు బంధం మళ్ళీ బలపడింది

పార్టీకి 'తెలంగాణ రాష్ట్ర సేన' (టీఆర్ఎస్) అని పేరు పెట్టడం ద్వారా రాష్ట్ర ప్రజల్లో ఉన్న వెలితి తీరిందని పాండురంగారెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఆకాంక్షలను గుర్తించి కవిత ఈ పేరును ఖరారు చేయడం అభినందనీయమన్నారు. ఈ నిర్ణయంతో ప్రజలకు ప్రాంతీయ పార్టీతో ఉన్న అనుబంధం మళ్ళీ బలపడిందని పేర్కొన్నారు.

### అభివృద్ధికి దిశానిర్దేశం - 'పాంచజన్యం'

సభ వేదికగా ప్రకటించిన 'పాంచజన్యం' (విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక న్యాయం, వ్యవసాయం) పథకాలు రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సామాన్యుల సమస్యలను పరిష్కరించి రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు ఈ ఐదు సూత్రాలు దోహదపడతాయన్నారు.

### ఉద్యమకారుల ఆత్మగౌరవానికి రక్షణ

తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం, గౌరవం కల్పిస్తామని పార్టీ ఇచ్చిన హామీ వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పాండురంగారెడ్డి తెలిపారు. ఉద్యమకారుల ఆత్మగౌరవ జెండాను ఎగరేయడమే పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు. కవిత ప్రసంగం భవిష్యత్తుపై స్పష్టమైన విజన్‌ను అందించిందని, రాబోయే రోజుల్లో రంగారెడ్డి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఆయన వెల్లడించారు.

# తెలంగాణలో మొదలైన జనగణన



* ఆన్‌లైన్‌లో సెన్సస్ ప్రక్రియ ప్రారంభం.. తొలి స్వీయ గణన పూర్తి చేసిన గవర్నర్

హైదరాబాద్, ఏప్రిల్ 26 (భారత శక్తి): రాష్ట్రంలో 2027 జనగణన (సెన్సస్) ప్రక్రియ ఆదివారం అధికారికంగా ప్రారంభమైంది. ఈసారి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వీయ గణన' విధానానికి విశేష స్పందన లభిస్తోంది. రాజ్‌భవన్‌లో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తన వివరాలను నమోదు చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

### మొదటి రోజే ప్రముఖుల నమోదు

గవర్నర్ ప్రారంభించిన అనంతరం, మధ్యాహ్నం కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కూడా ఆన్‌లైన్ ద్వారా తన స్వీయ గణనను పూర్తి చేశారు. ఈ సందర్భంగా సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోలికేరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తదితరులు పాల్గొని ప్రక్రియను పర్యవేక్షించారు.

### సౌకర్యవంతంగా స్వీయ గణన

గతంలో మాదిరిగా ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చేవరకు వేచి చూడాల్సిన అవసరం లేకుండా, ప్రజలే నేరుగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు ఈ 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' వెసులుబాటు కల్పించారు. ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకుని గణనలో భాగస్వాములు కావాలని అధికారులు కోరుతున్నారు.

### నగరవాసులకు కమిషనర్ పిలుపు

హైదరాబాద్ నగర ప్రజలు పెద్ద ఎత్తున ఈ ప్రక్రియలో పాల్గొని సెన్సస్ 2027ను విజయవంతం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేయడం వల్ల సమయం ఆదా అవుతుందని, గణనలో ఖచ్చితత్వం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార సేవలు సమర్ధవంతంగా నిర్వహించాలి

> అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ

> దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి




దుబ్బాక ఏప్రిల్ 25 (భారత శక్తి) : అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార కార్యక్రమాలు మరింత సమర్ధవంతంగా ఐసీడిఎస్ అధికారులు అమలు చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.శనివారం దుబ్బాక ఐసీడి ఎస్ కార్యాలయంలో బేటీ బచావో - బేటీ పడావో, పోషక అభియాన్ కార్యక్రమాల సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం



ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ సంగీత శ్రీరామ్, వైస్ చైర్మన్ ఆస సులోచనతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు బండి శ్రీలేఖ రాజు,వనం రమేష్, తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార కార్యక్రమాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు. అలాగే పిల్లల ఆరోగ్యం, అభివృద్ధి విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా అధికారులకు కూడా ఆయన ఆదేశాలు జారీ చేస్తూ అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని, టీచర్లు తమ విధులను సులభంగా నిర్వహించేలా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సిపిడిఓ ఎల్లయ్య, బ్లాక్ కో ఆర్డినేటర్ శ్యామ్ సన్, సూపర్వైజర్లు చంద్రకళ, రాజేశ్వరి, స్వరూప, అతుల్,అంగన్వాడీ టీచర్లు,తదితరులు ఉన్నారు

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

ఎల్బీనగర్, ఏప్రిల్ 26 (భారత శక్తి): వనస్థలిపురం హుడా సాయినగర్ కాలనీలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఐక్యత, సేవా భావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. వాసవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చింతల రవికుమార్ గుప్తా,సునీల్ కుమార్ గుప్తా,కిరణ్ కుమార్ గుప్తా,రంజిత్ కుమార్ గుప్తా,వెంకటేశ్వర్లు గుప్తా, సతీష్ కుమార్ గుప్తా,సుధాకర్ గుప్తా, కిరణ్ గుప్తా,మల్లికార్జున గుప్తా, ఆనంద్ గుప్తా, స్థానిక నాయకులు, కాలనీవాసులు, మహిళలు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.